ప్రజాశక్తి

Vol. 5, no. 16

(Oct. 18, 1944)

బెజవాడ, 1944

Prajāśakti

Vol. 5, no. 16

(Oct. 18, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0.2.0

ప్రజాశక్తి

సంపుటి 6 బుధవారం 18-10-44 సంచిక 16

ప్రజాప్రభుత్వ స్థాపనే పాకిస్తాన్

ఆశయం

“డెయిలీ వర్కర్” విలేఖరితో జిన్నాగారి ప్రసంగం

[బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీతరపున లండన్‌లో “ డెయిలీ వర్కర్ ” అనే దినపత్రిక ప్రచురింపబడుతోంది. ఆ పత్రిక విలేఖరి కామ్రేడ్ 'చారి' మొన్న 6 వ తారీఖున బొంబాయిలో జిన్నాగారిని సందర్శించాడు. ముస్లింలీగ్ పాలసీనిగురించి వారిద్దరిమధ్య కొంత సంభాషణజరిగింది. దానిని “ డెయిలీ వర్కర్ ” విలేఖరి యీ క్రింది వ్యాసంలో ఉల్లేఖించాడు.]

మొట్టమొదట నేను జిన్నాగారిని కోరిందేమంటే, భారతదేశంలో స్వాతంత్ర్యాభిలాషులైన మహమ్మదీయేతరులు ఎంతోమంది ఉన్నారు. వారి దృష్టిలో, మతమే పాకిస్తాన్ కోర్కెకు మూలం. ఆకోర్కెలో స్వాతంత్ర్యేచ్ఛగాని, ప్రజాస్వామ్య సిద్ధాంతంగాని, లేవని వారి అభిప్రాయం. అట్టి మహమ్మదీయేతరులలో పాకిస్తాన్‌కోరిక ప్రజాస్వామ్య దృక్పథాన్ని ప్రోత్సహించడం లేదు. హిందూమత దురభిమానాన్ని రేకెత్తించింది. అట్టివారికి అర్థం అయేరీతిని పాకిస్తాన్ అంటే యేమో స్పష్టం చేయవలసిందనని జిన్నాగారిని నేనడిగాను.

ఆయన యీవిధంగా జవాబు చెప్పారు. “ పాకిస్తాన్ కోర్కెయొక్క ప్రాముఖ్యతను పూర్తిగా అర్థంచేసుకోవాలంటే, యీక్రింది విషయాలు జ్ఞాపకం ఉంచుకోవాలి. భారతదేశంలో పశ్చిమోత్తరసరిహద్దురాష్ట్రం, బెలూచిస్తాన్, సింధు, పంజాబు, బెంగాల్, అస్సాం, అనేరాష్ట్రాలున్నాయి. ఈ 6 రాష్ట్రాలలోను ముస్లింల జనసంఖ్య 7 కోట్లు. మొత్తం జనాభాలో వీరు నూటికి 70 మంది చొప్పున ఉన్నారు. మిగతావారు వివిధకులాలకు చెందిన హిందువులు, అస్పృశ్యులు, కొండజాతివారు (ముఖ్యంగా అస్సాంలో కొండజాతివారున్నారు). ఈవిధంగా, దేశానికి పశ్చిమోత్తరదిశలోను, ఈశాన్యంలోను, ఉన్న ప్రాంతాలు ముసల్మానుల జన్మభూములు. అక్కడ పాకిస్తాన్, అంటే సర్వాధికారంగల ఒక స్వతంత్రరాజ్యం, ఏర్పడాలని ముసల్మానులకోరిక.

ప్రశ్న :-

పాకిస్తాన్ అంటే, ముసల్మానుల స్వాతంత్ర్యవాంఛ ఎలాగో స్పష్టంచేస్తారా ?

జవాబు

ఎలా అంటే, పాకిస్తాన్‌లో నివసించే ముసల్మానులు ప్రజాస్వామ్యసూత్రాలపై ఆధారపడు నిజమైన ప్రజాప్రభుత్వాన్ని స్థాపించుకోవాలని కోరుతున్నారు. అందుకు తగిన శక్తి తమకుఉండాలని ఉవ్విళ్లూరుతున్నారు. అట్టి ప్రభుత్వం వెనుక పాకిస్తాన్‌లో నివసించే ప్రజలందరిబలం ఉంటుంది. కుల, మత విచక్షణ గాని, రంగుభేదంగాని, లేకుండా నూటికి నూరుమంది ప్రజల కోర్కెప్రకారం ఆ ప్రభుత్వం నిర్వహించబడుతుంది.

ప్రశ్న :-

పాకిస్తాన్ - హిందుస్తాన్ రాజ్యాలమధ్య అన్యోన్య సంబంధా లుంటాయా ?

జవాబు

తప్పకుండా! రెండు స్వతంత్ర జాతీయ ప్రభుత్వాలమధ్య అన్యోన్యసంబంధా లెలాఉంటాయో, అలాగే పాకిస్తాన్ - హిందుస్తాన్‌ల మధ్య కూడా అన్యోన్యసంబంధా లుంటాయి. నేనీ విషయం అనేకసార్లు చెప్పాను. ఏ పరాయి ప్రభుత్వం దండెత్తివచ్చినా, “భారతదేశానికి దూరంగా ఉండు ! దగ్గరకు రావద్దు” అని మేం హెచ్చరిస్తాం. వివిధజాతుల కూటమిగావున్న భారతఖండంపై జరిగే విదేశీదురాక్రమణను పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతమాత్రమూ సహించదు......... పాకిస్తాన్ - హిందుస్తాన్ రాజ్యాలు రెండూ సంయుక్త ప్రతిఘటనకు శపథం తీసుకోవాలని మా అభిమతం. ఇట్టి దృక్పథాన్నే హిందుస్తాన్‌ప్రభుత్వం కూడా కలిగియుంటుందని మా విశ్వాసం.

ప్రశ్న :-

మీకోర్కెను గురించి, మీఉద్యమాన్ని గురించి, బ్రిటిష్ ప్రభుత్వపు వైఖరి ఏమిటి ?

జవాబు

కరుడుకట్టిన బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు పాకిస్తాన్‌ఆశయం సిద్ధించకుండా చేయడానికి అందరికంటె యెక్కువగా ప్రయత్నిస్తారు. ఎందువల్లనంటే, భారతదేశప్రజలు శీఘ్రకాలంలో సంపూర్ణస్వాతంత్ర్యం సంపాదించుకోడానికి ఏకైకమార్గం అదొక్కటే. ఈ విషయం వారికి బాగా తెలుసు. భారతదేశం అంతా ఏకఖండంగా వుండాలని వారెందుకు పదేపదే పలుకుతున్నారు ? తమ పెత్తనాన్ని చిరస్థాయిగా ఉంచుకోడానికే ! ఈ నినాదంపైనే వారు దాదాపు ఒకశతాబ్దంనుంచి మనదేశంలో రాజ్యం ఏలుతున్నారు. మనం ముందడుగు వేయకుండా ఆపియుంచడం అసాధ్యమనే సంగతి వారికి చక్కగా తెలుసు. కనుకనే వారు హిందువుల్నీ ముసల్మానుల్నీ కృత్రిమ పద్ధతులతో కలిపియుంచడానికి ప్రయత్నిస్తున్నారు. పైకి మాత్రం హిందువులతో, తాము పార్లమెంటరీ విధానాన్ని నుసరించి దేశానికంతకూ ఒకే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రసాదించినట్లు చెప్పుకొంటున్నారు. ఇది యెన్నటికీ సాధ్యంకాదు. తమ పరిపాలనను శాశ్వతంగా కొనసాగించుకోడానికి చేప్పే సాకులే యివన్నీ. ఉదాహరణకు, 1935 వ సంవత్సరంలో భారత రాజ్యాంగచట్టాన్ని అమలుజరిపినప్పుడు వారేమన్నారో చూదాం. మనలో మనం తగవులాడు కుంటూన్నంత మాత్రాన వారు దేశాన్ని మంచిమార్గంలో నడపకుండా ఊరుకోరట ! మనం యేకాభిప్రాయానికి వచ్చేవరకూ తాము వేచి యుండరట ! తామొక రాజ్యాంగచట్టాన్ని తయారుచేసి, దాన్ని అందరిమీద రుద్దడం పబడేనట ! ఇట్టి భారత రాజ్యాంగంలో హిందువులకుగాని, ముసల్మానులకుగాని, భారతీయులలో మరెవరికిగాని, సంపూర్ణస్వాతంత్ర్యం ఉండదనే విషయం స్పష్టం.

Microfilmed from photocopy

★ సంపాదకీయం

జిన్నాగారి ప్రసంగం

“డైలీవర్కర్” విలేఖరి అడిగిన ప్రశ్నలకు జిన్నాగారు సూటియైన జవాబు లిచ్చారు. మహమ్మదీయేతరులలో పాకిస్తాన్‌పట్ల అనుమానాలు తొలగడానికి [illegible] నైనా సహాయపడతాయి. ముస్లింలు తమ జన్మభూమిలో “ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడు నిజమైన ప్రజాప్రభుత్వాన్ని” స్థాపించుకోవాలని కోరుతున్నారనీ, [illegible] పాకిస్తాన్ కోరిక ముసల్మానుల “స్వాతంత్ర్య వాంఛ” అనీ వివరించారు. ఇంతేకాదు, పాకిస్తాన్ రాజ్యంలో పరిపాలన కొనసాగుతుందో కూడా ఆయన తెలియజేశారు. “కుల, మత విచక్షణగాని, రంగుభేదం గాని, లేకుండా నూటికి నూరుమంది ప్రజలకోర్కె ప్రకారం ఆప్రభుత్వం నిర్వహించబడుతుంది.” అని జవాబు చెప్పారు. కాబట్టి, పాకిస్తాన్ రాజ్యంలో మహమ్మదీయేతరులు అణచివేయబడతారనే భయానికి తావులేకుండా చేశారు.

పాకిస్తాన్ - హిందుస్తాన్ రాజ్యాలమధ్య అన్యోన్య సంబంధాలు తప్పకుండా ఉంటాయని జిన్నాగారన్నారు. ముస్లింలు విడిపోయి ప్రత్యేక రాజ్యంగా ఏర్పడితే దేశరక్షణ హానికలుగుతుందనే అనుమానాన్ని జిన్నాగారు తొలగించారు. దేశంమీదికి ఏ పరాయిప్రభుత్వం దండెత్తివచ్చినా ‘దూరంగా ఉండు ! దగ్గరకు రావద్దు’ అని హెచ్చరిస్తామన్నారు. దురాక్రమణను ప్రతిఘటిస్తామని హామీఇచ్చారు.

ఇంతేకాదు, బ్రిటిషువారు ముస్లింలకు పాకిస్తాన్ ప్రసాదిస్తారనే భ్రమ ఆయనకు లేదు. ఈవిషయంలో కాంగ్రెసు పాలసీ, జిన్నాగారు స్పష్టీకరించిన పాలసీ, ఒకటే. బ్రిటిష్ పరిపాలకులు ప్రసాదించే రాజ్యాంగచట్టంలో ఎవరికీ స్వాతంత్ర్యం ఉండదు; అందరూ సామ్రాజ్యవాద సంకెళ్లలో నలిగిపోతారు - అనేవిషయాన్ని జిన్నాగారు స్పష్టంగాగుర్తించారు. అందువల్లనే కాంగ్రెసు - లీగ్ ఐక్యత కావాలని ఆయన కోరుతున్నారు. అట్టిఐక్యతకుపునాది పాకిస్తాన్‌అంటున్నారు.

ఈవిధంగానే గాంధీజీకి జిన్నాగారు పాకిస్తాన్ కోర్కెను వివరించకపోవడం విచారించవలసిన విషయం. ఆయన చెప్పిందల్లా ఒకటే : పాకిస్తాన్ మాజన్మహక్కు ; దానిని మీరంగీకరించండి. ఇందుకు గాంధీజీ అంగీకరించనందున ఐక్యత సాధ్యం కాలేదని చెప్పి ఊరుకున్నారు జిన్నా.

ఆరురాష్ట్రాలలో తమకు పెత్తనం ఉండాలని నేడు జిన్నాగారు వాదిస్తున్నారు. వెంటనే గాంధీజీ అనుమానా లెక్కువ కావడానికి అవకాశంగల్గింది. మహమ్మదీయేతరులహక్కులు నాశనమవుతాయని ఆయన భయపడుతున్నారు. పాకిస్తానంటే ముస్లిములు తమతమ జన్మభూములలో స్వతంత్రంగా జీవించాలనే హక్కు. అటువంటప్పుడు మహమ్మదీయేతరుల జన్మభూములుకూడా పాకిస్తాన్‌లోనే ఉండాలని కోరడం ఎక్కడి న్యాయం? ముస్లింలు ఏవిధంగా స్వతంత్రం కోరుతున్నారో, అలాగే సిక్కులుకూడా తమ జన్మభూములలో స్వతంత్రం కావాలంటున్నారు. వారిభూములుకూడా కావాలనడం న్యాయం గాదు. అలాగే బెంగాలీ హిందువుల జన్మభూముల్ని కూడా కలుపుకోవాలని కోరడం న్యాయంకాదు.

అన్నిటికంటె ఆశ్చర్యం ఏమంటే, అస్సాంరాష్ట్రమంతా పాకిస్తాన్‌లో చేరాలని జిన్నాగారు వాదిస్తున్నారు. అక్కడ ముస్లింలు మొత్తం జనాభాలో 100 కి 33 గురు మాత్రమే. కొండజాతి ప్రజలు 100 కి 36 గురు వరకూ ఉంటారు. చరిత్రను బట్టిచూచినా, సంఖ్యాబలాన్నిబట్టి ఆలోచించినా, అస్సాం కొండజాతుల జన్మభూమి. సిల్హెట్‌జిల్లా మాత్రం బెంగాలీ ముస్లింలకు చెందాలి. తూర్పుబెంగాల్‌లో అదొకభాగంగా ఉండాలి. అప్పుడు అస్సాంలో ముస్లింల సంఖ్య మరింత తగ్గుతుంది. ఇతరుల భూభాగాలుకూడా తమకే చెందాలని జిన్నాకోరడం న్యాయంకాదు. అలాకోరితే, పాకిస్తాన్ కోరిక ఎంతన్యాయమైనదైనా, యితరులుదాన్ని బలపరచరు.

“ డెయిలీవర్కర్ ” కు జిన్నా యిచ్చిన ఇంటర్‌వ్యూను జాగ్రత్తగా చదివితే, పాకిస్తాన్‌కోరిక న్యాయమైనదనీ, ప్రజాస్వామ్యసూత్రాలపై ఆధారపడియుందనీ, స్పష్టం కాకమానదు. మహమ్మదీయేతరులు ఈ విషయం గ్రహించుతారని ఆశిస్తున్నాం. అటు ముస్లింలీగర్లు కూడా, తాముకోరే పాకిస్తాన్‌లో ఇతరుల భూములుకూడా కలవాలనికోరడం న్యాయంకాదని తెలుసుకోవాలి. పాకిస్తాన్‌కోరిక ఏన్యాయసూత్రంపై ఆధారపడివుందో, ఆ సూత్రమే యితరులకు కూడా వర్తిస్తుంది. కాబట్టి, ఆరురాష్ట్రాలూ తమకే ఉండాలని కోరడం న్యాయసమ్మతంకాదు. అట్టి కోరిక మహమ్మదీయుల స్వాతంత్ర్యవాంఛను ప్రతిబింబించదు. మహమ్మదీయేతరుల భూమిని లాక్కోవాలనే దురాశను ప్రతిబింబిస్తుంది. అందువల్ల మహమ్మదీయేతరులు పాకిస్తాన్‌పట్ల మరింత విముఖులౌతారు. పాకిస్తాన్ ఉద్యమం మరింత బలహీనపడుతుంది.

యుద్ధానంతరం యూరప్‌ను ఏలేదెవరు?

యూరపులో యుద్ధం తుదిఘట్టం ప్రవేశించింది. అప్పుడే యూరప్ నాటి జీవితాన్ని గురించి కొందరు జాతకాలు గుణించు తున్నారు. మిత్రమండలి విజయాల మూలంగా బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు బలపడతారు. ఈసారికూడా జర్మనీపై మునుపటి వర్సైల్సు సంధిలాంటి అన్యాయమైన షరతులు విధించి, మహాయుద్ధానికి బీజాలు నాటుతారు. మూడో ప్రపంచయుద్ధం తప్పదు - అంటూ జోస్యం చెబుతున్నారు కొందరు.

మనం జాతకాలు గుణించడంమాని వాస్తవిక విషయాలేమిటో పరిశీలిద్దాం. ఫేసిజం నుండి అప్పుడే చాల దేశాలు విముక్తి పొందాయి. నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ నూతన ప్రభుత్వాలుకొన్ని కొత్త కార్యక్రమాల్ని తలపెట్టి, అప్పుడే ఆచరణలోకి తీసుకువచ్చాయికూడ. అందుచే ఆప్రభుత్వాలను, ఆప్రభుత్వవర్తనలను - సాకల్యంగా పరిశీలించితే, భవిష్యత్‌లో యూరప్‌ను ఎవరు ఏలేది స్పష్టపడిపోతుంది.

ఫ్రాన్సు

ఫ్రాన్సు విప్లవాలకు పుట్టినిల్లు. 1789 విప్లవం, 1871 పారిస్ కమ్యూన్ (కార్మిక విప్లవం) వంటి వీరోచిత సాంప్రదాయాలు గల్గిన ఫ్రాన్సు నేడు తిరిగి స్వాతంత్ర్య జీవితం సాగించుతోంది.

నాల్గేండ్లక్రితం ఫ్రెంచి పరిపాలకుల విద్రోహఫలితంగా, ఫ్రాన్సు నాజీదాడులకు పాదాక్రాంతమయింది. నాజీ అనుకూలురైన అనాటి ఫ్రెంచి పరిపాలకులు మొదటినుంచి సోవియట్ వ్యతిరేకపంథాను అవలంబించుతూ వచ్చారు. కమ్యూనిస్టుపార్టీని నిషేధించారు. కమ్యూనిస్టులకు ఎక్కువ పలుకుబడివున్న పారిస్‌ప్రజలు, తమ చారిత్రకనగరాన్ని రక్షించుకోడానికి అవకాశం ఈయకుండా చేశారు. పారిస్‌ను చేతులారా నాజీలకు ధారాదత్తం చేశారు.

నేడుపారిస్‌ప్రజలు నాజీదాస్యశృంఖలాలను త్రెంచుకొని, స్వేచ్ఛావాయువులుపీలుస్తున్నారు. మిత్రరాజ్యాల సాయంతో, ఫ్రెంచి ప్రజలు ఫ్రాన్సుకు విముక్తి కల్గించుకొన్నారు.

నేడు విద్రోహులైన లవాల్, పెటాన్ లాంటి ద్రోహులస్థానే డిగాల్‌ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వంలో, ఫ్రెంచి స్వాతంత్ర్య ఉద్యమాలను నడిపిన నాయకు లెందరో వున్నారు.

పారిస్‌విముక్తికిపూర్వం, డిగాల్‌ప్రభుత్వం అల్జీర్స్ (ఉత్తరాఫ్రికా)లో వుండేది. విముక్తి తర్వాత ఇపుడు ప్యారిస్‌లోనే కొత్త ప్రభుత్వంఏర్పరచబడింది. ప్రజాపరిషత్తుఎన్నుకొనే ప్రభుత్వం వచ్చేదాకా, ఇది అమలులో వుంటుంది.

అల్జీర్స్‌లో ఉండగానే, డిగాల్‌ప్రభుత్వంలో ఇద్దరు కమ్యూనిస్టులుండేవారు. ఈనాడు పారిస్‌లోని డిగాల్ ప్రభుత్వంలో, ఫ్రెంచి స్వాతంత్ర్య ఉద్యమాల నాయకులందరికీ ప్రముఖస్థానం లభించింది. రహస్య ఉద్యమాన్ని, గెరిల్లాయుద్ధాలనుసాగించిన తొమ్మిది మంది ఈనాడు ప్రభుత్వంలో ఉన్నారు. ఇది వరకు అల్జీర్సు ప్రభుత్వంలో వుంటూ వచ్చిన మంత్రులుకూడా 13 గురున్నారు. ఫ్రాంకోయిటిల్లో వాల్డెక్ టిల్లన్ అనే కమ్యూనిస్టు లిద్దరు మంత్రివర్గంలోఉన్నారు. టిల్లన్ ఫ్రెంచిగెరిల్లా సైనికులకు నాయకుడు. ప్రతిఘటన ఉద్యమాల నన్నిటినీ సమన్వయపరిచే సంస్థకు అధ్యక్షుడుగా పనిచేసిన జార్జెస్ బిడిల్ట్ విదేశాంగ మంత్రి అయ్యాడు. అలాగే సోషలిస్టు పార్టీనాయకుడైన అగస్టిన్ లారెంటిన్ కూడా ఈ మంత్రివర్గంలో ఉన్నారు. మరిముగ్గురు సోషలిస్టు నాయకులున్నారు.

ఈ విధంగా, ఫేసిస్టులతో వీరోచితంగా పోరాడి స్వాతంత్ర్యం సంపాదించు కొన్న ప్రజానాయకులతో ఫ్రెంచిప్రభుత్వం నిండివుంది. వచ్చేఎన్నికలలోకూడ ఇట్టి సోషలిస్టు - కమ్యూనిస్టు - కార్మికనాయకులతో కూడిన ప్రజాప్రభుత్వమే ఏర్పడుతుందనడానికి ఎట్టి సందేహం లేదు.

సామ్రాజ్యవాదుల ఎత్తులు భగ్నమయ్యాయి

బ్రిటిషు - అమెరికన్ సామ్రాజ్యవాదులు పెట్టే ఆటంకాలను లెక్కచేయకుండా, డిగాల్ ప్రభుత్వం ముందంజవేస్తోంది. డిగాల్ వెనుక ఐక్యప్రజాఉద్యమం ఉంది అంచేత అతను అన్ని ఆటంకాలను ఎదుర్కోగలిగాడు. మొదట డిగాల్‌ప్రభుత్వాన్ని త్వరగా గుర్తించలేదు బ్రిటన్‌అమెరికాలు. లవాల్ ప్రభుత్వంలో పోలీసు కార్యదర్శిగా పనిచేస్తూ, నాజీలకు స్వాతంత్ర్య వీరుల నెందరినో అప్పగించి వధ చేసిన, "పుషూ"ను (ఇతను పెద్ద పెద్ద గుత్తవ్యాపారసంస్థలకు ప్రతినిధికూడా)మరణశిక్ష విధిస్తే, బ్రిటను గోలచేసింది. కాని ఇలాంటి ఆటంకాలన్నిటినీ కాలదన్నుతూ డిగాల్ ప్రభుత్వం ముందంజవేస్తోంది.

ఫ్రాన్సు భవిష్యత్తును నిర్ణయించే కార్యక్రమాన్నికూడా అప్పుడే మనం చూస్తున్నాం.

వయస్సువచ్చిన వాళ్ళందరూ వోటువేసి ఎన్నుకొన్న ప్రజా పరిషత్తే (కాన్‌స్టిట్యూయెంట్ ఎసెంబ్లీ) భావిరాజ్యాంగ చట్టాన్ని ఏర్పరుస్తుంది. ఈ నిర్ణయంవల్ల స్త్రీలకుకూడా వోటు లభించింది. ఇదివరకు ఫ్రాన్సులో స్త్రీలకు వోటులేదు.

దేశానికింత అపకారం తెచ్చిపెట్టిన గుత్తవ్యాపారసంస్థలను, పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలను రద్దుచేసి, జాతీయ ఆర్థిక జీవనానికి బాధ్యతగ్గించుకుంది, గుత్తవ్యాపార సంస్థల యజమానులే ఇదివరకు నాజీల కమ్ముడుపోయి ఫ్రాన్సును నాశనంచేశారు. అలాంటి ద్రోహులు తిరిగి తలయెత్తకుండా ఉండవోడానికి ఇపుడు అవకాశం లభించింది. అప్పుడే, నాజీలకు ఫ్రెంచి గుత్తవ్యాపారులు అమ్మిన పరిశ్రమలలో చాలభాగం డిగాల్ ప్రభుత్వం స్వాధీనపరచుకొంది. సోవియట్‌తో ఫ్రాన్సుకు స్నేహసంబంధంవుంటుంది. సోవియట్ వ్యతిరేకపంథా వదలించి, ఫ్రాన్సును నాజీల కప్పగించిన ద్రోహుల పాతకపు తిరిగి తలయెత్తదు. నాజీ పరిపాలనకాలంలో రహస్యంగా వుంటూ వచ్చిన పత్రికలు బహిరంగంగా ప్రకటించుకొనేహక్కు ఈయబడింది. నాజీలతో సహకార మొనర్చిన ద్రోహులను శిక్షించడానికి విచారణలు అప్పుడే ప్రారంభమయ్యాయి.

కమ్యూనిస్టుల చొరవ

ఈ ముఖ్యనిర్ణయాలను తీసుకోవడంలో కమ్యూనిస్టులకు ప్రధానపాత్రవుంది. స్త్రీలకు వోటింగు హక్కు ఉండాలని తీర్మానం తెచ్చింది కమ్యూనిస్టులు. విదేశాంగనీతి ఫ్రాన్సు - సోవియటుల మైత్రిపై ఆధారపడి ఉండాలని తీర్మానం తెచ్చింది కూడా వీరే. గుత్తవ్యాపారులకు ప్రాబల్యం ఉండకూడదని మొదటినుండీ కోరింది కూడా వీరే.

ఈనాడు కమ్యూనిస్టు, సోషలిస్టు ఉద్యమాల బలానికి తగినంతగా, ప్రాతినిధ్యం ప్రభుత్వంలో లేనిమాట నిజమే. కాని వచ్చే ఎన్నికలలో ఇప్పటికన్న ఎక్కువ ప్రాతినిధ్యం సంపాదించుతారనుట తథ్యం.

ఇదివరకు రహస్యంగా పనిచేసిన ఫ్రెంచి స్వాతంత్ర్య ఉద్యమ నాయకులందరూ కలిసి ప్రకటించిన సంయుక్త ప్రణాళికను జూస్తే, భవిష్యత్ ఫ్రాన్సు ఎలా వుంటుందో మనం ఊహించుకోగలం. ఆప్రణాళికలోనివిశేషాలివి:

ఫ్రాన్సు ఓటమికి కారకులైన వారందరినీ అరెస్టుచేసి విచారణ గావించడం. వారి ఆస్తిపాస్తులన్నీ పీడసావల సహాయార్థం ఉపయోగించడం. దొంగ వ్యాపారులను శిక్షించడం. ప్రస్తుత వివిధ రాజ్యాంగ కాలంలో ఉన్న ద్రోహులను, అవమర్దులను తొలగించడం. నిర్వహణ శాఖలలో కార్మికులకు కూడ స్థానమిచ్చి, జాతీయ ఆర్థికవిధానాన్ని అమలు జరుపుటలో వారికి భాగం ఈయడం. విద్యుచ్ఛక్తి, గనులు, ఇన్సూరెన్సు, పెద్దపెద్ద పరిశ్రమలు మొదలగు వాటిని ప్రభుత్వపరం చేయడం. బ్యాంకులను ప్రభుత్వపరం చేయడం. ఫ్రెంచి సైన్యాన్ని పునర్నిర్మించడం.

ఇవన్నీ భవిష్యత్ ఫ్రాన్సు పరిపాలన ఎలా ఉంటుందో తెలియజేస్తున్నాయి. ప్రజాపరిపాలనతో ఫ్రాన్సు మళ్ళీ సగర్వంగా తలయెత్తుకు తిరగగలదు. మార్షల్ స్మట్సు "ఫ్రాన్సు కూలిపోయింది, మళ్ళీ తలయెత్తదు." అని అన్నాడు. ఈ వక్కాణం సామ్రాజ్యవాది కలలు ఎలా భగ్నమవుతున్నాయో మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం.

ఇటలీ

ఇక ఇటలీ విషయం. 1859 లో స్వాతంత్ర్యం ద్యమమెత్తిన 'గారిబాల్డీ' వంటి యోధులను కన్నది ఇటలీ. అయినా, 20 ఏండ్లక్రితం ముస్సోలినీ అధికారాన్ని. ఇటాలియన్‌ప్రజాఉద్యమం పూర్తిగా అణచివేయబడింది. అంతమాత్రాన ప్రజాస్వామ్యశక్తులు నిరుత్సాహపడలేదు. చేతనైనంత వరకు పాసిజాన్ని ప్రతిఘటించుతూనే వచ్చాయి. ఫ్రాన్సులోవలె బలోపేతమైన ప్రజాఉద్యమం లేకపోయినా, అసలు స్వాతంత్ర్యాగ్ని చల్లారలేదు. 1943 మార్చిలో ఉత్తర ఇటలీలో కార్మికులుసాగించిన సమ్మెలతో, ముస్సోలినీ ప్రభుత్వంయొక్క పునాదులు కదలిపోయాయి. జులైలో సాగిన సమ్మెల వెల్లువ ముస్సోలినీని కుడిపెట్టింది. అయినప్పటికీ, ప్రజాఉద్యమం బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆట కట్టించేటంత బలంగా లేదు అందుచేతనే, బడోగ్లియో ప్రభుత్వం ఏర్పడి 10 నెలలవరకు, మిత్రరాజ్యాలు తమ అమ్‌గాట్ (మిలటరీ) పరిపాలనద్వారా, ఇటలీని త్రొక్కిపెట్టి వుంచారు.

బడోగ్లియోకు ఉద్వాసన

ఇటలీలో ఫాసిస్టు వ్యతిరేక పార్టీలు ఆరు ఉన్నాయి. ఇవన్నీ ఐక్యమయ్యాయి. కాని బడోగ్లియో ప్రభుత్వంలోంచి తప్పుకోనిదే తాము ప్రభుత్వంలో చేరమంటూ, ప్రతిష్టంభన కొనసాగించాయి. కాని ఇటలీ కమ్యూనిస్టు పార్టీనాయకుడైన ఎర్కోలి చొరవవల్ల ఈ ప్రతిష్టంభన భగ్నమయింది. ఫాసిస్టువ్యతిరేకపార్టీలన్నీ ఐక్యమయి ప్రభుత్వంలో ప్రవేశించాయి. ప్రజాబలంతో బడోగ్లియోను త్రోసివేయవచ్చు నని ఇతడు వాదించాడు.

1944 ఏప్రిల్‌లో ఫాసిస్టు ప్రతికూలపార్టీలు ఐక్యఉద్యమ నాయకులు ప్రభుత్వంలో చేరారు. అంతటితో మిత్రసైనిక నాయకునికీ, గెరిల్లా దళాలకు మధ్య సంబంధం ఏర్పడింది, మిలిటరీ పరిస్థితులు చక్కబడి, రోమునగరానికి విముక్తి కల్గింది. కొద్దిరోజులలోనే ఇటాలియన్ రాజు సింహాసన పరిత్యాగం, బడోగ్లియోకు ఉద్వాసన సంభవించింది.

బడోగ్లియోప్రభుత్వంస్థానే ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. రోము పరిపాలన పైచెప్పిన ఆరుపార్టీల ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ చేతిలోకి వచ్చింది.

అప్పటినుండి రోజురోజుకు ఇటాలియన్ ప్రజాఉద్యమం ఐక్యతతో బలపడసాగింది.

గెరిల్లా ఉద్యమ తీవ్రత

ఉత్తర ఇటలీ ఇంకా విముక్తి కాలేదు. అక్కడ జర్మన్లు "రిపబ్లికన్ ఫేసిస్టు" గవర్నమెంటు అంటూ ముస్సోలినీ నాయకత్వాన ఏర్పరిచారు. కాని అది పూర్తిగా విఫలం చెందింది. ఇప్పుడు జర్మన్లే స్వయంగా పరిపాలన సాగిస్తున్నారు. జర్మన్లు ఇటలీ ఫేసిస్టు ఆర్మీని రద్దుచేశారు. దానిలోని అనేక వేలమంది సైనికులు గెరిల్లాలతో కలిసిపోయారు. ఈనాడు ఉత్తర ఇటలీలో 4 లక్షల గెరిల్లా సైనికులు పనిచేస్తున్నారు. వీరికితోడుగా కార్మికప్రజల అండ ఉంది. గత డిశంబరు - జనవరి - మార్చి నెలలలో కార్మికులనమ్మెలు విపరీతంగా హెచ్చు టంవల్ల పరిశ్రమలన్నీ కొన్నాళ్ళపాటు మూలబడవలసి వచ్చింది. ఈ ఉత్తర ఇటలీని గురించి "లండన్ టైమ్సు"పత్రికావిలేఖరివ్రాస్తూ "ఇక్కడ రైతులు, కార్మికులూ అంతా కమ్యూనిస్టుభావాలుకలవారే; వీరే ప్రాబల్యంగా ఉన్నారు" అని వ్రాశారు.

ఇలాంటి ప్రజాశక్తుల బలానికి కేంద్రమైన ఉత్తర ఇటలీకి దాస్యవిమోచనం గాకముందే, ఇటాలియన్ ప్రభుత్వం నేడెన్నో విజయాలు సాధించింది. ఇక ఉత్తర ఇటలీకి కూడ విమోచనం కలిగినపుడు ప్రజాస్వామ్యశక్తులు మరింత బలపడుతాయనడానికి ఎట్టిసందేహం లేదు. ఈనాడు ఇటాలియన్ ప్రభుత్వంలోకూడ కమ్యూనిస్టులే ప్రధానపాత్ర వహించుతున్నారు. ప్రభుత్వంలో ప్రముఖపాత్రను "టోగ్లియాట్టి"(కమ్యూనిస్టు) వహించుతున్నాడని ఒక అమెరికా విలేఖరి ప్రకటించుతున్నాడు. వ్యవసాయశాఖామంత్రియైన "గల్లో" (కమ్యూనిస్టు) ధాన్యం ధరల నిర్ణయంలోను, ధాన్యగ్రహణ విధానాలలోను ప్రజాసహకారం తీసుకొని ఆహారసమస్యను చక్కగా పరిష్కరించుతున్నాడు.

కార్మిక ప్రజా ఐక్యత

ఈప్రభుత్వానికి అండగా ఇదివరలోచెప్పిన ఫేసిస్టు ప్రతికూల పార్టీలు ఆరు వున్నాయి. ఇంతేగాక, ఏవిభేదాల మూలంగా ఇటలీలో ఫాసిజం తలయెత్తిందో, అవిభేదాలు అంతరించిపోతున్నాయి. కమ్యూనిస్టులు - సోషలిస్టులు ఒక ఒడంబడికకు వచ్చారు. అలాగే కార్మిక సంఘాలు కూడా ఐక్యమయ్యాయి. క్రిస్టియన్ డెమొక్రాటిక్, కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల వలకు బడి క్రిందవున్న కార్మిక సంఘాలన్నీ ఒకే ఐక్యసంఘంగా (జనరల్ కన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్) ఏర్పడ్డాయి. క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీలోని అధికవాదులు కూడ కమ్యూనిస్టులతో ఒడంబడికకు రావాలని తహతహ లాడుతున్నారు.

(మిగతా 7 వ పేజీలో)

★ చిన్న కథ

అన్నదమ్ముల పంపిళ్లు

— అవసరాల సూర్యారావు

బొలాకోజుల్నుంచి తమ్ముడికి వేసంకా లవివుంది. కొన్నాళ్ళనుంచీ అన్నా తమ్ముడూ సమిష్టిగానేవున్నారు. అప్పటికింకా తమ్ముడికి మైనారిటీ తీర్లేదు. ఇంకా చదువుకుంటూనే వున్నాడు. అప్పుడు కనక చీటికి మాటికీ అన్నయ్యని – "కోటు కుట్టించుకుంటా నన్నయ్యా!"అని తల్చుండిగేవాడు అన్నయ్య ....అబద్ధమెందుకూ మొహంద్నగ్గిరొకమాటా మొహం వెనకాలొకమాటా అనుకుదను. అడగడమే ఆలస్యం. వెంటనే ఎంతకావలిస్తే అంతా "ఇందాలెక్క!" అనేవాడు. అన్నయ్య గులాబిపువ్వు. తమ్ముడు జాజిపువ్వు. అయినా వేసవిలోనేకాని ముందరికి రావనుకున్నాడు తమ్ముడు.

అన్నయ్య సంసారం పెద్దదైంది. వొదినెగారు రెండేళ్ళకోసారి పురిటికి పుట్టింటికెళ్ళి వస్తోంది. పిల్లలకి పిల్లా పరికిణీలూ, చిల్లర తిళ్లూ, పాలీసం వంటి అన్నగారి బట్టలూ, మధ్య మధ్య వచ్చీ పోయే పుట్టింటివంక చుట్టాలూ, వగైరాలకి ఎంతడబ్బు ఖర్చౌతోందో తలుచుకుంటే పెళ్ళాంకే చాలా భీతిగావుంది. అయినా ఆరోజునకూడా తమ్ముడు ఉమ్మడిగానే వున్నాడు. అన్నకి దుప్పుకుందుకు చేతికి పన్నె (దువ్వెన) అందిస్తూ చెల్లెలు పుల్లానిబుడ్డీతో, ఆట్టే (కయ్యం) పెట్టడానికి ప్రయత్నించింది.

"అమ్మో! అక్కఅలావుందని చూస్తున్నావేవిటి! నంగనాచీ వంగముల్లాను."

పెద్దక్క కాస్త దొరవా, అధికారం తీసుకుంటూ "గుంటపాదెగట్లా! వేసుంచు. అనక ఎల్లయ్యకి ఎల్లూ వుందవ్; మల్లయ్యకి మల్లూ లేవ్" అని ఎగనం దోపినప్పటికీ, తమ్ముడు: "నాకు పిల్లలా ఏవన్నానా!" అన్నాడే కాని, పిసాలికి పీగలేదు.

కాని తనాడు వేరుపడేనేకాని వీల్లేదనుకున్నాడు. అదే నాలుగు రాళ్లు వెనకవేసుకో దానికైనా, వేళపట్టున ఇన్ని మెతుకులు తినాలన్నా, వరమావధని నమ్ముతున్నాడు. ఇలాంటప్పుడేమాత్రం మెత్తబడినా, తన పిల్లలూ పెళ్ళాం మెడకు చుట్టుకుంటారనే విషయం తట్టుకుని గాభరా పడ్డాడు. తనకీ పెళ్ళయిందా మరి! దానమ్మకడుపు కాలిపోనూ, పెళ్ళాం పిల్లలంటూవున్నాక, ఓసినీమా కెడదామనీ, పువ్వులు కొని పెళ్ళానికివ్వాలనీ మనిషయాక ఆ మాత్రం ఖర్చవకుండా వుంటుందీ! లోపాయికారీగా సంసార్లకెన్నెన్ని ఖర్చులుంటాయ్! మనసువిప్పి చెప్పాలంటే, ఈ వెధవ కొంపలోంచి బయటికిపోయి, ఓ చిన్న బంగళా కట్టుకోవాలనివుంది; మరి ఏమనుకున్నారో. కాని! పెళ్ళాం ఓవర్టీన్ తాగుతానంటే "అలాగే" అండానికి మొహం చెల్లిందికాదు. పెట్టపిల్ల సంగీతం నేర్చుకుంటానని వరవాపడుతోంది. పెద్దల్లాయ్ నెలకి రు. 2-14-0 స్కూలుజీతం తెమ్మనిపీకలమీదకి అవాలా? చిన్నది ఎక్కువ చిన్నట్టు కీటూంటే, దాన్ని తిడుతూ పెళ్ళాం దగ్గిర తను "ఆకలికూటిముండ" అని ఎన్ని సార్లన్లేదూ! "వీటన్నిటికి అడగనా మాన్నా!" అని ఆలోచించి ఆలోచించి, ఉమ్మడి చిట్టాలో ఆ ధృరాయాలి. అన్నయ్య ఇవ్వకపోవడం కాదు. ఏమన్నా అనుకుంటాడనీ కాదు అదేవిటో, అడగాలంటే నోటమ్మటమాటే రాదు. వొళ్ళు చచ్చిపోయినట్లవుతుంది. ఎంతుంటే అంతే ఆమెను - నాదీ అని ఎక్కచ్చిగావుంటే కాస్తఊపిరిపీల్చుకోవచ్చు. అన్న నమగుణూ ఇలా బతుకుతున్నంతకాలం ఒక ఊపిరితిత్తే పనిచేస్తోంది. కాని అప్పుడు స్వేచ్ఛ, కాస్త అధికారం, నాదనే లక్ష్మీ వుంటుంది కనక రెండు ఊపిరితిత్తులూ పనిచేస్తాయ్.

అదీకాక తన సంసారమూ పెద్దదవుతోంది. తెల్లారి లేస్తే పదియాపాయలఖర్చు. కాలం చూస్తే మహా గడ్డుగావుంది. తనకెంత అస్తుందో, ఎంత ఖర్చవుతోందో, ఎంతదగ్గిందు వాలో, తెలియనిస్థితిలోవుంటే, సంసారం అప్పులపాలైపోతోంది! అన్నని అడగలేక రహస్యంగా చేబదుళ్లూ, కొట్టుమీద వాదకాలూ మొదలెట్టేడు. ఇలా అయితే ఎలాగ?

తన అన్న, తమ్ముడి సొమ్ము తినకూడదా ఊహ? అబ్బెబ్బే! అలాంటిదెవుడూ లేనేలేదు కాని తన ఉనికికే భంగంవస్తూంటే ఎలా కుదురుతుంది? అన్న పిల్లలు పెళ్లీడు కొచ్చేరు. వీళ్ళందరికీ ఉమ్మడిమీద పెళ్ళిళ్లే చేస్తే, తీరా తన పిల్లలు పెళ్ళీడుకొచ్చేసరికి ఏమీ మిగలకపోతే? కుర్రాళ్ళంటూ వున్నాక వాళ్ళకి చదువనో, వంద్యనో చెప్పించకపోతే, చెట్టుకోపిట్టయిపోమా! ఏవో నాలుగురాళ్ళు వెనక వేసుకోకపోతే, నమ్మంపంగింతర్వాత, చాకిరీచేయడానికి ఎవరు పలుకుతారు? అనక దప్పికవోయడానికి ఆమ్మా, బాబా! బావర బందీలు, బకేతాలూ లేనప్పుడు తన సొమ్మే పరులిన్నా తకదులేదు. కాని ఇవన్నీ తలకి చుట్టుకున్నాయ్! ఏదోలా క్లుప్తం చేసుకుని వేరుంటూ బయటికి రావాలి.

పోనీ అన్నగారైనా సుఖపడుతున్నాడని ఏనోటితో అనగలం! వాడిమనసు నవనీతం. ఇట్టే కరిగిపోతుంది. పొద్దున్నే లేస్తాడు. చల్దన్నం తింటాడు. తిని పొలంలోకి పోయి పాలేర్లా కష్టపడతాడు. ఎండకి ఎండి, వానకి తడుస్తాడు. పాపం వాడిది చిన్నప్పట్నుంచీ కష్టాల జాతకమే. ఉమ్మడి ఆస్తికోసం చుట్టాలుపెట్టినవానాకష్టాలకి ఓర్చి, కోర్టమ్మట పట్టరాని వాళ్ళకాళ్ళు పట్టేడు. తనకేమాత్రమైనా చదువొచ్చిందంటే అన్నగారే కారణం. అన్నయ్య మాటకేం! వాడినెంత మంచిదని! నాన్నా అమ్మా పోయినప్పట్నుంచీ తనను వొదినగారు కడుపులో పెట్టుకుంది. పొద్దున్నే తనకి కాఫీ కావాలంటే కాఫీ; టీ కావాలంటే టీ - అలా కాచిస్తూనే వచ్చింది. నీళ్ళు పోసుకునేందుకు పుల్లలు లేకపోయినా, కొబ్బరాకులుతెచ్చి పూదుతూ మంటపెడుతూ వేన్నీళ్ల కాచి, మరిదికి అమిర్చేది. వాళ్లాయనకంటె మరిది కొంచెం వస్తువులన్నీ శుభ్రంగా వుండాలంటాడు కనక, తినేసామానుమీద మూతలూ అవీపెట్టి, జాగర్త చేస్తూనేవుంది. అమాట కొస్తే, తను, ఎలా వడితేఅలాగ అన్నగారిలా తిని వెళుతున్నాడు కనకనా! ఏ కూరకావాలంటే అదే చేస్తోంది వొకళ్ళకి వేపుళ్లూ, ఇంకొకళ్ళకి ముద్దకూరలూ, మరొకళ్ళకి చన్నీది పచ్చళ్లూ, చేస్తోందికదా! అవిడిలా చేయడానికి మనిషా, మానా? మరిదంటే అగ్గగ్గలాడుతూ అమిర్చి పెట్టడానికేమన్నా "అచ్చుందా?"

ఇంతమంచి ఇల్లాలు మరిది వేరైపోతున్నాడని ఏం అనుమానం పడుతోందో! అన్నగారు పెదర్థం తీసుకుటేం కావర్పిన వాళ్లేలాగ వస్తారు?

అలా అనే, అన్నదూతరు పెట్టించుమ్మడిగానే చేశాడు. తనేవెళ్ళి కట్నం పుచ్చుకొచ్చి, పిడికిటికి గవులన్నీకాగుచేతుంటాడు. తన్నాయ్ మేళం కుదిర్చేడు, చీరలూ రావులూ పనిపిగొట్టుగన లేకుండా మంచివే కొన్నాడు. బాణసంచా సామాను సమంగా వెలగడం లేదని తమూడుతేసిన వాళ్ళని మూకలేశాడు. ఎన్ని ఖర్చులైనా తనేపట్టుకుని, వందిట్లో పదిమందిమీద వన్నీరు వల్లేడు. పెళ్ళి కొడుక్కి కోపం వస్తే మరో నూటపదహారువేసి సైకిల్ కొంటానన్నాడు. వేళకి అన్నీ అలా చిటికెలమీదయిపోయేలాగ, అన్నీ సిద్ధంచేసి పెళ్ళంటే పలానావాళ్ళింట్లోనే జరగాలి అని పదిమంది "సెబాస్" అనేటట్టు చేశాడు. ఎంత ఖర్చయిందో, ఎంతవుందో అన్న నిమ్మడి చిట్టా చూపింతమన్నాడా! అపూసే ఎత్తలేదు.

ఇప్పుడిలా అయితే, తనపిల్లలకి తీరా పెళ్ళీడొచ్చేసరికి అంతా తుడుచుకుపోతుంది. ఏవోలాగ ఈకాలంలో నాలుగురాళ్ళు వెనక వేసుకోకపోతే "వున్నావా? చచ్చావా?" అని అడిగేవాళ్లెవరు! తను వేరుండడం లోకసహజం, అది అన్నదమ్ముల్లో రివాజే

మాటమీద మాటొస్తే జ్ఞాపకం వచ్చింది. వొదిన ఎంతమంచిదైనా, కొంచెం పైపిల్ల పైపిల్లే; ఈఇళ్ళల్లో మరిదికి పెళ్ళికావంత నేపు ఓలాగ, పెళ్ళయి, తోటి కోడలు కాపరానికొచ్చేక మరోలాగా. పు.టాడు. తోటి కోడళ్ళిద్దరికీ పడాలి. మొగాళ్ళూ మొగాళ్లూ ఒకటయినా, ఆడాళ్ళకీ ఆడాళ్ళకీ పడాలి ఇంతకీ వొదిన చెడ్డదని కాదు; ఉమ్మడిగా వుండడమే అలా చేసిందేమో? తనమొగుడు మహా కష్టపడి పోతున్నాడనీ తనకి తినకన్న దే లేక, తడిమడిబట్ట వొంటినే ఆరిపోతోంది. ఉమ్మడిగా తమకే హెచ్చు ఖర్చవుతున్నట్లూ ఆ కాకిమీదా, ఈకాకిమీదాపెట్టి అంటూనేవుంది తన భార్యమాత్రం తక్కువ తిది తనకనా? ఎందుకు! ఏమాటకామాటే అడాది గదా! తన మొగుడే మహా కష్టపడుతున్నట్లూ, తన ఆస్తేమీ తృణమైనా ముట్టదం. లేదన్నట్లూ భావిస్తూ ఒంటెత్తుగానేవుంటోంది. ఎల్లమ్మని ఎంచాక్కర్లేదు; పోలమ్మని పొగడాక్కర్లేదు.

ఇంకా ఈనిశ్చితం చూశాడు కాదు! తనే పెట్టుబడి పెడుతోంది కనక తన వంతల్లా నుష్టిగా భోంచేసి ఎంగిలైయినా ఎత్తకుండా చేయదు కదుక్కోడ మనుకుంటుంది. వొదినెగారు దంపులాళ్ళతోటి — "దీనికెంత అతిశయం ఏమిటే! ఇది బొడ్డున మాణిక్యం పెట్టి పుట్టిందా. నేను పుట్టలేక పోయానా!" అనడం తను విన్నాడు.

వొంతులు పెట్టుకుని పనులన్నీ మురగపెడుతున్నారు దీనికంతా కారణం బాధ్యతలు తెలీకపోవడమే. ఇంతకీ సంసారం ఎవరికీ పట్టిందికాదు; మగవెధవ నేం చేస్తాడు! లేదంటే నాలుగూకొని ఇంట్లో పారేస్తాడు; పారేస్తే అడదన్నది జాగర్త చేసుకోవాలి. నిన్నకాక మొన్న మొన్న; ఇంకా వెల్లాన్ను కాలేదు. మామిడిచెట్టు కొట్టించేడు అప్పుడే పుల్లలు నంగోరు హరాయించేశారు అవిడో సారి వేస్తేన్నూ ఈవిడోసారి వేస్తేన్నూ. వొదినెగారు నెల్లాళ్లకోసారి తలంటుకుంటే తన భార్యగారు వారానికోసారే! వొదినె జబ్బుకిదేచేస్తే మరదలుగారు మైసూరుపాక్‌లు వండుతోంది. తోటికోడలు మల్లెపూవులు కొనుక్కుందీ అంటే తనపిల్లలు "వొద్దులే! ఇంకా వున్నాయ్‌కదే!" అంటూన్నా "కొనక్కొంది వెధవసుగుల్లారా" అని బతిమాలి తిట్టి కొనిపిస్తోంది తన పెళ్ళాం!

ఇలాగే మొత్తంమీద ఇల్లు గుల్లయ్ పోతోంది. పాపం! వాడుమాత్రంఎక్కట్నుంచి తెస్తాడు! అలా ఏది కావాలంటే అది తెచ్చి వేస్తూనేవున్నాడు. అయినా ఇంత సొమ్మూ ఏమీ కాకుల్లా గయబులా అయిపోతోంది. దీనికి మందు వేరుండటమే. వేరుంటే "ఇది నాదికదా! జాగర్త చేసుకోకపోతే ఎలాగ"అని ఇద్దరూ అనుకుంటారు. "పిల్లలుగలవాళ్లం ఇంతకలేసి ఖర్చుచేస్తే ఎలా!" అని తెలుసుకుంటారు. ఎవరివాటికి వాళ్ళు తప్పించుకుంటారు. అలి కష్టంపెట్టడం ఉపకారమూ ఏమిటి? అప్పుడిద్దరి మధ్యా తిన్న బలాయ్; పరే అన్నాతమ్ముళ్లు అయాక వొకళ్ళ కొకళ్లైలాగా సహాయం చేసుకుంటారు. అన్నయ్య వద్దాక ఇదంతా చెప్పేసి వేరుండడం ఇద్దరికీ మంచిదే అని నచ్చచెప్పాలి. అవసరమైతే వొదినెక్కూడా చెప్పాలి. అవిడకి పాపం ఎప్పుడూ పనే.

రాకానిముద్దాడంట రాకాని ముండా తిట్లాను. ఎప్పుడూ తీరుబాటే వుండదు. విశ్రాంతిలేదు, సుఖమూలేదు; ఎందుకూ వేరుంటే అంతా మలకనదుకుంది! పొద్దున్నే లేచి మడిగట్టుకుందా, ఇప్పటి కింకాతెమల్లేదు, తన పెళ్ళాం కొంచెమైనా పనిచేయాలా అక్కడి పుల్లయ్యక్కడపెట్టేశవొట్టు కృతంగా వేళ్లీక్షకాలిని వచ్చుతో రుద్దుకుని స్నానం చేస్తోంది

"వొదినా! దానికి పనిచెప్పవేం?"

"పోనిద్దురూ! చెపితే ఎంతకాలం చేస్తాడు! చెయ్యాలని వాళ్ళకుండాలేకానీ...."

"ఏమో! నువ్వెందుకు చెయ్యవే అంటే. అవిడేం చెప్పలేవంటుంది."

"అలాగ చెబుతారుటండీ?"

మరిది కాస్సేపూరుకుని - "వేరుండేసరికి తెలుస్తుంది." అన్నాడు. మరిది తలేసి ఏమంటాదన్నట్టుచూసినా, వొదినగారు నవ్వి, ఏమీ అనక, అరిపోయేపొయ్యి ఊదుతోంది. పొగకి ఎర్రపడిన కళ్ళను చీరకొంగుతో తుడుచుకుంది. మరిది తన పెళ్ళాన్ని తిట్టుకుంటూ వసారాలోకిపోయాడు.

తమ్ముడు, వేరుండడం మంచిదనీ, అలా అయితేనేకాని సంసారం ఎవరికీ మోయడనీ, ఇద్దరికీక్షేమమనీ, ఈసారింకాగట్టిగా నమ్ముతున్నాడు అనోటా, ఈనోటా తమ్ముడువేరుంటానని అందరితోనూ అంటున్నట్లు తెలిసి, అన్న అగ్గిరుద్రుడై ఇంటి కొచ్చేడు. తిన్నగా వసారాలో పించున్న తమ్ముణ్ణి చూడనైనా చూడకుండా రికార్డు గదిలోకి వెళ్ళాడు. రికార్డుంతాతీసి - "నీకంత వేరుండాలనేవుంటే, నాతో ఎందుకనకూడదూ! అవాట్నీ, ఈవాట్నీ అనడమెందుకురా?"

"అవ్వే! అవాట్నీ, ఈవాట్నీ అన్లేదే!"

"నువ్వువేరైతే, ఉమ్మడి వ్యవహారాలన్నీ ఏమవుతాయ్?"

"ఇప్పటిలాగే వుంటాయ్"

"నేనాదాదరబందీలు పచ్చేను."

"నువ్వూపడక, నేనూపడకపోతే ఎలా కుదురుతుంది?"

"ఇంతకీ వేరుండవలసిన అగత్యం ఏమొచ్చిందీ?"

తమ్ముడికి భార్యమీద చాలా కోపం వచ్చింది అది పనిచేయకపోవడానికి కారణం ఉమ్మడిగా వుండడమేనన్నాడు. వంటలమీద పనులన్నీ ఎలా పాడవుతున్నాయో తట్టుకుని - "మాకావా, నీగదీ; ఇంతవరకూ పావిల్లు కుడవవైనారేదు. అవిడ చేస్తోందని ఈవిడా, ఈవిడచేస్తోందని అవిడాను. మూడు రోజుల కోసారి పిండివంటలా! మనం సంపాద్లమూ ఏమన్నా!"

అన్నయ్య గది తీసిచూశాడు. గది నిండా మమ్మా దూళీ వుంది. నూద్దగ్గిర ఇవప

(మిగతా ప్రక్కపేజీలో)

అన్నదమ్ముల పంపిళ్లు

మూడను కాలినట్టుమనీ, దానిమీద ఏంచి మక్కలూ వున్నాయి.

"మాశావా! ఎన్నాళ్ళయింది కంచులు కానీ! చింతపండు నాలుగు రోజులకంటె హెచ్చువస్తోందా! పెరడపప్పు ఈవేళతో సరి." అంటూ తమ్ముడు భయలేన క్గొట్టుగది తీశాడు; అన్నయ్య ఇంతమించు కాళీగావున్న గదిమూసి క్గొయ్యాయిపోయాడు.

"సుబ్బా, నేనూ అలా తెచ్చిపోయడం. సుఖంలేదో, సుఖంలేదో, నాన్న కట్టిన ఈ ఇల్లు అచ్చొచ్చిందికాదో, అనిగోలె త్తడం కన బడుతోంది. ఇంట్లో ఇంత అభావకంపం దని నేను చెప్పేవరకు నీకు తెలీదు."

అన్నయ్య వంటింట్లోకి వెళ్ళతోటూ, ఎందుకోకాని ఆగేడు. ఆగి — "నువ్వు వేసుంటతం నీకూ మంచిదే; నాకూ మంచిదే." ఒక్కొక్కవేళ ముడిచి, లెక్కలెయుతూ వాక్కొక్కమాటే చెప్పుతున్నాడు: "నీ అస్తేదో నువ్వు చూసుకోవచ్చు. నా అస్తేదో నేను చూసుకోవచ్చు.

హెచ్చు అర్చవకుండా మవ్వూ నాలుగు రాళ్ళు వెనకవేసుకోవచ్చు. నేనూ వేసుకో వచ్చు. నీపిల్లలూ మంచి చదువు చదవ వచ్చు. మాపిల్లలూ చదువుకోవచ్చు. వంసా రం ఇద్దరికీ మోస్తుంది. ఇద్దరమూ బాగుపడ తాం.... కాని మనం వేరయాంకదా అని చుల కనచేస్తారు వట్టగుయాను."

"ఎవరా చేసేవాళ్ళు? ఎందుకుచేస్తారు? అన్నదమ్ములు వేరుండడం లోకవిరుద్ధం కనుకనా? ఇంతకీ, మనం మనం జుత్తూజుత్తూ పట్టుకున్నామా?"

అన్నయ్య వంటింట్లోకి "నిజమే"అన్నట్టు తలూపి వెళ్ళిపోయాడు, తమ్ముడు తన గది లోకి వెళ్ళిపోయాడు. తననీ, తన అన్ననీ పదిమందీ చులకనచేస్తారనే విషయం తలుచు కుని తమ్ముడు — "ఎవరా పెద్దమనిషి మా ఇద్దర్నీ చులకనచేసేవాడు? చులకనచేస్తే, పూరుకుంటు కిక్కురు ఎవరూ చేతికి గాజులు తొడిగించుకోలేదు." అంటూ చెప్పలాడు తున్నట్టు అంటున్నాడు.

అన్నయ్య కొంచెంసేపు పోయాక వంటిం ట్లోంచి కేకేశాడు:

"ఒరే తమ్ముడూ! దొడ్డప్పని. కక్కనీ పిల్చుకురారా!"

తమ్ముడు దొడ్డప్పగారింటికెళుతూ. మళ్ళీ కోపంవచ్చి — "వేరుగా వున్నంతమాత్రంలో బుడికిన్నొకటి, ఎదంకిన్నొకటినా? రెండూ కూడా వస్తువుల్నొకలాగే చూస్తాయి." అన్న మాటలువినబడి. అన్నా వాదినా అవునన్నట్టు కలుసుకూవేల్లాగ నవ్వుకున్నారు.

మాస్కోలో రాహుల్జీకి ప్రొఫెసర్ ఉద్యోగం

మహాపండిత రాహుల్‌సాంకృత్యాయన్ మాస్కో విశ్వవిద్యాలయంలో విజ్ఞానశాస్త్రి నికి ప్రొఫెసర్ (అధ్యాపకుడు)గా నియమించ బడ్డారు. వీరు ప్రస్తుతం కాశీలో ఉన్నారు.

ప్రజల సొమ్ము వర్తకుల పాలు!

బెజవాడ వర్తకులు చెల్లించవలసిన రు. 1½ లక్షలు దుర్వినియోగం కావలసిందేనా?

షుమారు 2 సంవత్సరాలక్రితం బెజవా డలో 6 చౌకడిపోలు తెరవడం, పట్టణంలో నివసించే బీదప్రజలకు మార్కెటు రేటుకంటె తక్కువ ధరకు బియ్యం లభించడం పాఠకు లకు తెలిసిన విషయమే. ఈ డిపోల నిర్వ హణ ఒక "చౌకడిపో కమిటీ"కి ఒప్ప బడింది. ఇందులో సభ్యులు ఎక్కువమంది వర్తకులు; మిగతావారు ఉద్యోగులు. బెజవాడ వర్తకులంతా తాము అమ్మేసరుకుమీద 100కి పావలా చొప్పున ప్రజలవద్ద తరుగువన్ను వసూలుచేయాలని ఆసొమ్ము నుప్రతినెలా కమి టీకి అప్పగించాలని. జిల్లాకలెక్టరు ఉత్తరువు చేశారు. డిపోలలో చౌకగా సరుకు అమ్మడం వల్ల వచ్చేనష్టాన్ని యీసొమ్ముతో పూడ్చాలి.

ఈ 6 డిపోలు దాదాపు 2 సంవత్సరాలు జయప్రదంగా నడిచాయి. ఈ యేడు సెప్టెం బరు 3 వ తేదీని రేషనింగు రావడంవల్ల అవి మూసివేయబడ్డాయి.

అయితే, నేడు వర్తకులు కమిటీకి చెల్లిం చవలసిన బకాయీలు రు. 1 లక్ష దాటు తున్నాయి. (కమిటీ లెక్కల ప్రకారం) ఈ సొమ్ము యిదివరకే ప్రజలవద్ద వసూలు చేయబడింది. నోటీసుల ద్వారా యీ సొమ్ము కమిటీకి చెల్లించవలసినదని అడిగితే. యీ వసూళ్లుచట్టవిరుద్ధమని వర్తకులువాదిస్తున్నారు. తాము ప్రజలనుండి వసూలుచేసినప్పుడు చట్ట విరుద్ధం కాని పన్ను యిప్పుడు చట్టవిరుద్ధ మైంది యీ మహాధాతలకు!

ప్రస్తుతం కమిటీవద్ద రు 10,000 నిలవ ఉంది. పైగా ఓన్నర రూపాయలు కూడా వసూలుచేసి. మొత్తం సొమ్ముతో బీదల సౌకర్యార్థం ఏదైనా ఒక సంస్థను స్థాపించా లని కమిటీ ఆలోచిస్తోంది. కాబట్టి ప్రజలవద్ద "తరుగు పన్ను"ను వసూలుచేయడానికి అను మతి యిచ్చిన జిల్లాకలెక్టరు వెంటనే యీ రు 1½ లక్ష వర్తకులవద్ద రాబట్టవలెనియుంది.

— టి. వెంకటేశ్వరరావు.

(ఆహారకమిటీ కార్యదర్శి, చౌకడిపో కమిటీ మెంబరు)

బాల బాలికలకు

ఆదర్శప్రాయంగా పనిచేస్తున్న బాలసంఘాలలో క్రొవ (గుంటూరుజిల్లా) బాలసంఘం ఒకటి. ఈమధ్య, ఆగస్టులో అబాలసంఘం వార్షికోత్సవం జయప్రదంగా జరిగింది. 12, 13వ తేదీలలో ఆటలపోటీలు జరిపారు. వాటిలో కల్గిన ఉత్సాహ ఫలితంగా, ఇదివరకు బాలసంఘా లకు దూరంగా వున్నవారుకూడా బాలసంఘాలలో చేరారు.

13వ తేదీ రాత్రి బహిరంగసభ జరిగింది. అంద్రిగ సీతారామమ్మ, వార్షికోత్సవం జరుప ప్రోత్సహించిన పెద్దలకు కృతజ్ఞత తెలుపుతూ, ఇతరచోట్లనుండి వచ్చిన బాలసంఘ నాయకులను ఆహ్వానించింది. బాలసంఘ కార్యదర్శి అమరనేని వెంకట్రామయ్య గత సంవ త్సరం సాధించిన పనులను గురించి తెలియజేశాడు.

జి. రామారావు అనే బాలుడు చిలకలూరిపేట బాలసంఘ నాయకుడు. రామారావు వయస్సు 12 సంవత్సరాలేమైనా, తన ప్రారంభోపన్యాసం చక్కగా ఇచ్చాడు. చిన్నచిన్న కథల నుదాహరణలిస్తూ, బాలబాలికలను ఇప్పటినుండి దేశభక్తులుగా, సంఘసేవకులుగా తయారుచేయవలసిన అవశ్యకతను గురించి చెప్పాడు.

తర్వాత వైజ్ఞానిక కార్యక్రమం ప్రారంభమయింది. 800 మంది ప్రేక్షకులను ఉర్రూత లూగించారు. "నీవు పాడితే వినాలనివుంది, నీవుకూడాపో" అంటూ ఒక మునలమ్మ తన మనుమరాల్ని ప్రోత్సహించి వైజ్ఞానికదళంలోకి పంపింది. కోలాటంలో పాటలుపాడుతూ నడిపిన వీరయ్య అనే 12 సంవత్సరాల బాలుడు అందరి ప్రశంసకు గురియైనాడు. అతనిచేత తిరిగి పాటలు పాడించారు. బాలసంఘ కార్యక్రమాన్ని తెలుపుతూ అన్నా - చెల్లెల డ్యాన్సు ప్రదర్శించారు. ఇంకా లంబాడీడ్యాన్సు మొదలగువాటితో ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ ప్రదర్శనాలలో పాల్గొన్న అమృతలూరు బాలసంఘానికి, క్రొవ బాలసంఘం తరఫున జెండా బహూకరించారు. 14వ తేదీ ప్రతినిధుల సమావేశంలో భావికార్యక్రమం నిర్ణయించు కొంటూ తీర్మానాలు, ఎన్నికలూ జరిగాయి.

ఈ వార్షికోత్సవంలో విశేషం, ఎక్కువమంది బాలబాలికలే ఉపన్యాసకులు కావడం. ఈ వార్షికోత్సవం జరిగాక బాలసంఘం బలపడ్డది. 60 మందికిపైగా బాలసంఘ కార్య క్రమంలో క్రమశిక్షణతో పాల్గొంటున్నారు. తలిదండ్రులుకూడా పిల్లల్ని బాలసంఘంవద్దకు పంపడానికి ఉత్సాహపడుతున్నారు.

ఇలాగే సెప్టెంబరు 22, 23, 24వ తేదీలలో, బెజవాడతాలూకా వైజ్ఞానిక ప్రదర్శనాల పోటీలు, ఆటల పోటీలు ప్రొద్దుటూరిలో జరిగాయి. ఇలా ఈతాలూకాలో జరగడం, ఇదే మొదటిసారి. పదిగ్రామాలనుండి 120 మంది బాలురు, 30 మంది బాలికలువచ్చి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు గ్రామబాలసంఘం ఆఫీసును జాతీయనాయకుల ఫోటోలతో అలంకరిం చారు. బెంగాలు కరువుదృశ్యాలతో, సోవియట్ బాలబాలికల జీవితాన్ని చిత్రించే బొమ్మలతో చిత్రపట ప్రదర్శనం జరిగింది.

24వ తేదీ 300 మంది బాలబాలికలు ఊరేగింపు జరిపారు. ప్రొద్దుటూరులోనేగాక, బొడ్డపాడు, చిన్న పులిపాక గ్రామాలకుకూడా ఊరేగింపు వెళ్ళింది.

రాత్రిజరిగిన బహిరంగసభకు 2 వేలమందిప్రజలు హాజరయ్యారు. జిల్లాయువజనసంఘ కార్యదర్శి కాకినేని సూర్యప్రకాశరావుగారు బాలసంఘాలు వివిధ ప్రదేశాల్లో చేస్తున్న కృషిని వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శనాల్లో పెనమలూరు బాలసంఘం, ఆటలలో కోలవెన్ను బాల సంఘం ప్రథమ బహుమతులను సంపాదించాయి. బొబ్బా వెంకటేశ్వరరావు అనే 12 యేండ్ల బాలుడు కర్రసాముతో ప్రజలను ముగ్ధులను చేశాడు. వైజ్ఞానిక ప్రదర్శనాల్లో ముఖ్యంగా చీట్ల పేకాటను హేళనచేసే నాటికది, కరువుదృశ్యాలను ప్రదర్శించే డ్యాన్సు, గమనించదగ్గది.

మూడురోజులూ ఊరంతా బాలబాలికలతో కలకలలాడుతూవుంది. పెద్దలంతా ఈపోటీలకు చాల సహాయపడ్డారు. చివరలోజున బాలబాలికలు తమ గ్రామాలకు వెళ్లేటప్పుడు మిత్రులను విడిచిపోవడానికి మనస్కరించలేదు. ఈమూడురోజుల సమిష్టిజీవనం. అలా అనిపించజేసింది. ఒక ముసలమ్మ "ఊరువగం వలసపోయినట్లుంది" అని అన్నదంటే ఆశ్చర్యమా మరి?

— దొడ్డమ్మ.

★ పుస్తక పరిచయం

'లెనిన్'

రచయిత్రి: క్లారా జెట్కిన్

అనువాదం: వందితారాధ్యుల నాగేశ్వరరావు

వెల: ఎనిమిదణాలు. దొరకుచోటు: సంస్కృతి గ్రంథమండలి, పెరంబూరుపోష్టు, మద్రాసు.

క్లారా జెట్కిన్ రాసిన 'లెనిన్ ది మేన్' అనుగ్రంథానికిది అనువాదం. క్లారా జెట్కిన్ లెనిన్ సమకాలికురాలు. అతని అడుగు జాడల ననుసరిస్తూ, జర్మనీలో కార్మికవర్గ విప్లవ కార్యక్రమాన్ని కొనసాగించడానికి కృషిచేసిన యోధుల్లో ఒకామె. లెనిన్ గౌర వాన్ని చూరగొంది. నూతన సమాజ నిర్మా ణానికి జీవితం అంకితంచేసిన లెనిన్, రాజ్యాంగ విషయాలపైనే కాకుండా, కళ, బాలబాలికలు, స్త్రీలు మొదలైన విషయాల పైనకూడా ఎంత సునిశితదృష్టిని కేంద్రీక రించేవాడో ఈ గ్రంథం వ్యక్తపరుస్తుంది. ఈగ్రంథాన్ని తెలుగుపాఠకులకు అందచేసి నందులకు సంస్కృతి గ్రంథమండలివారు అభినందనీయులు.

★

★ స్వీకారం

సోమనాథ విజయం

(నాటకం)

రచయిత: నోరి నరసింహశాస్త్రి

సాహితీసమితి, రేపల్లె. వెల: రు 1—0—0

★

చైనా ఎర్ర సైన్యం

రచయిత: ఎ. స్మెడ్లీ

అనువాదం: నిడమర్తి అశ్వినీకుమారదత్తు, నిడమర్తి ఉమారాజేశ్వరరావు.

వెల: రు. 4—0—0

చిరునామా: రచయితలు, నిడమర్రు. (ప. గోదావరి.)

★

పాడిపంటలు

ఎక్కువ పంటలు పండించడంలో రైతు లకుతోడ్పడే తెలుగు మాసపత్రిక: సులభంగా అర్థమయే భాషలో ప్రచురింప బడుతుంది.

చిరునామా:

వ్యవసాయ డైరెక్టరు, మద్రాసు.

ప్రతి రైతుసంఘం తెప్పించుకోదగినది.

ప్రాణం ఒడ్డి రైతుల సంఘీభావాన్ని కాపాడారు

నెల్లూరుజిల్లాలో వానిలి చెరువువల్ల 5 గ్రామాలకు నీటిపారుదల ఉంది. దాదాపు 1600 యకరాలు దీనిక్రింద సాగు అవుతాయి. అయితే, నీటిపారుదల విషయంలో నౌరుగం వానిదేతాల్యం! చెరువుకు సంబంధించిన తూముల మరవా, కాలాలు - యివన్నీ వానిలి మునసబు స్వాధీనంలో వున్నాయి.

ఈ పద్ధతివల్ల సక్రమంగా నీటి పంపకం జరుగుటలేదు. తాలూకా రైతుసంఘం చొరవ తీసుకుని, ఈ 5 గ్రామాల ప్రతినిధుల్ని సెప్టెంబరు 1వ తేదీని సమావేశపరిచింది ఆరోజునే ఎక్కడ రైతుమహాసభకూడా, మహా సభలో యీ విషయమై చర్చజరిగింది. తత్ఫలి తంగా, 5 గ్రామాల ప్రజల అంగీకారంపైన ఒక "ఇరిగేషన్ కమిటీ"ని ఎన్నుకోవాలని నిశ్చయించుకున్నారు. సెప్టెంబరు 28వ తేదీని తిరిగి ఒక ప్రత్యేక సమావేశం జరి గింది. ఏకగ్రీవంగా ఒక "ఇరిగేషన్ కమిటీ" ఎన్నుకోబడింది. దానికి అధ్యక్షుడు కామ్రేడ్ జి. వి. కొండయ్య.

వానిలి చెర్వుక్రింద సాగుఅయేభూములన్ని టికి నీటిపారుదల సక్రమంగాను, న్యాయం గాను, జరగేలా చేయడానికి ఈ "ఇరిగేషన్ కమిటీ" పూనుకొంది. స్థానికాధికారుల సహా యంతో తూముల మరలు, తాళాలు తీసుకో డానికి ప్రయత్నిస్తోంది ప్రజలంతా కమిటీని బలపరుస్తున్నారు.

కాని, యీసమయంలో చెరువులో నీరు అయిపోవచ్చింది. తలకుమించిన భారం అన్నట్లు - నీటికిమించిన సాగు అవడంవల్ల, పంపకం సక్రమపద్ధతిని జరక్కపోవడంవల్ల, నీరంతా త్వరలోనే అయిపోయింది. మిగిలిన కొద్దిపాటి నీటిని అయిదుగ్రామాలకుపంచాలి. ఈ సంకటావస్థలో కొందరు స్వార్థపరులు సక్రమ నీటిపంపకాన్ని చెడగొట్టేవిధంగా పనిచేయ నారంభించారు. అయినా, రైతు సంఘ పక్కాల్లు - కమ్యూనిస్టుపార్టీ సభ్యులు చలించక, తదేకదీక్షతో న్యాయమైన పద్ధతిని నీటి పంపకం సాగించారు. ఎండిపోతున్న భూములకు మొదట నీటిని సప్లయిచేశారు. ఈ సూత్రం ఎలా న్యాయమైనదో అందరినీ ఒప్పించారు. కొంతమంది తూలనాడినా, సహ నం వహించి అగ్నిపరీక్షకు నిలబడ్డారు.

కాని, 27వ తేదీ (సెప్టెంబరు) నాటికి నీరంతా అయిపోయింది ఊటనీరు మాత్రం కొద్దిగా వస్తోంది. ఈ కొద్దినీరు మాగ్రామా నికి రావాలంటే, మాగ్రామానికని అభిప్రాయ భేదాలు వచ్చాయి. అవి ముదిరి, ఘర్షణలు ప్రారంభమయాయి. కోలగట్ల గ్రామస్థులు నీటిని తమ కాల్వవైపుకు మళ్ళించుకోగానే, వానిలి గ్రామస్థులకు ఆవేశం కలిగింది. వెంటనే వారు వెళ్ళి కోలగట్ల కాలువను బిగించి వచ్చారు. రాజీచేయడానికి ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఘర్ష ణలు తీవ్రరూపందాల్చి, రక్తపాతానికి దారి తీసేటట్లుంది. ఈ మహాప్రమాదాన్ని అపు టకు రైతుసంఘపక్కాల్లు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కంకణం కట్టుకున్నారు. కామ్రేడ్ కొండయ్య, యితర స్థానిక రైతునాయకులు యిరుపక్షాలమధ్య నిలిచి, "మా తలలు తెగ నరికి మీరు చంపుకొండి!" అని అడ్డుపడ్డారు. ఎంతో కష్టంమీద రెండుపక్షాలనుసర్ది, తగాదా పరిష్కారమయేవరకు నీటిని ఎవరూ తీసుకో కూడదని నిర్ణయించబడింది. ప్రజలందరికీ సమ్మతమైన విధంగా నీటిని పంచడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆరోజున రక్తప్రవాహం జరక్కుండా ఆపినందుకు అన్ని గ్రామాలప్రజలు హర్షిస్తున్నారు.

ఉత్తర విశాఖ గోడు -

చేమెత్తి పాడుమా
చేనితో బాబయ్యా!
తేటతెలె మీకూ
స్వీకరించండయ్యా!!

కాని కాలామొచ్చి
కష్టపడుతున్నాము!
కడుపు మంటలతొ
కాలిపోతున్నాము—

రంగాన్న మావారు
రాక పోకలు లేవు!
మాగోడు చూసేటి
'మారాజు' లేడయ్యా—

వాన చుక్కలేక
పంట పాడయ్యాది!
మార్కెట్టు ధరలూ
మండిపోయాయి—

మాపాలి 'చంద్రయ్య'
కోపావ పొంగాడు!
పరిగపిల్లా నైన
పట్టుకోనియ్యడు —

'అమ్మోరు' వచ్చింది
అందరిని మింగింది!
'ఉష్ణాలు' వచ్చాయి
ఉడుకెత్తి పోయాము—

పథ్య పానాలకు
వచ్చి పులవలె దిక్కా?
పాడురోగాలతొ
మాడిపోయామయ్యా—

పండినా పంటంతా
మాయమైపోయింది!
తుంపికొంగలకొట్లు
తెగనిండిపోయాయి—

తోగు పుత్తైతూద
తెగనమ్మి తిన్నాము!
కంచాలు, మంచాలు
కడకమ్మివేశాము—

ఉన్న పైసాలన్నీ
మున్నె చెల్లాయి!
తిండికొంగల చలన
'తోగుసై' విరిచాము—

ఆకలీ జాడాలు
అంగళ్ళ తెరిచారు!
మా ప్రాణ, మానాలు
పణముగ వోడాము—

కట్టు బట్టాలేక
తిండి తిప్పలులేక
ఎన్నాళ్ళు మేమిట్లు
వేగుతూ వుంటాము?—

పిల్లవదలీ తల్లి,
తల్లినొదలీ పిల్లా,
ఆలివదలీ మొగుడూ
వలసెళ్ళిపోయాము—

వెలలేని మానాలు
వీధివీధులపెట్టి,
పదిరెండు పైసలకె
బలిపెట్టుకొన్నాము!—

పండి నిండిన బాబూ!
కడుపునిండిన తల్లీ!
చేమెత్తి పాయమూ
చేయగా రారండి!! —

— డాక్టరు విశాఖదత్తు

★

రైతులు జాతీయవాంఛను బలపరుస్తున్నారు

చింతలపూడి తాలూకా రైతుమహాసభ దృశ్యాలు

"గాంధీ - జిన్నాలు తిరిగి కలవాలి!", "కరువు పీడితప్రజల రక్షణకు ఆంధ్రకేసరి, తదితరనాయకులను విడుదలచేయాలి!" అని 5-10-44 తేదీన జరిగిన చింతలపూడి తాలూకారైతుమహాసభ రైతులవాంఛను ఎలు గెత్తి చాటింది.

ఆనాటి ఉదయం జోరున వర్షం కురు స్తున్నా, 9 గంటలకల్లా ప్రగడవరం దళం ఎర్రజెండాలతో 'సంఘశక్తికి సాటిలేదన్నా' అంటూ వచ్చిచేరింది. ఆనాడు మధ్యాహ్నం వరకు చుట్టుపక్కలనున్న మల్లాయిగూడెం, శివపురం, ఎర్నగుంటపల్లి గ్రామాలనుండి చింతలపూడికి వలంటీరుదళాలు వస్తూనే ఉన్నాయి.

మధ్యాహ్నం 1 గంటకు ప్రతినిధులసమా వేశం జరిగింది. 300 మంది రైతులుకూడా ప్రేక్షకులుగా వచ్చారు. జోరున వర్షం కురి సినా, వ్యతిరేకప్రచారం జరిగినా, యువకులే గాక, వృద్ధులుకూడా మహాసభకు వచ్చారు. యుద్ధబాధలు, యెరువులు, చెర్వు మర మ్మతులు, అధికార్లు పెట్టే యిబ్బందులు మొద లైనవిషయాల్లోతాలూకారైతుసంఘం పాటుబడ్డ విషయం రైతులందరికి స్వానుభవమే. సంఘం కంటికి రెప్పవలె కాపాడుతుందన్న విషయం గ్రహించారు. అందుచేతనే తమ భవిష్యదభి వృద్ధికి కావలసిన నిర్ణయాలు చేసుకోడానికే వారంతా వచ్చారు.

ఉద్దరాజు సూరపరాజుగారు (జిల్లా రైతు సంఘాధ్యక్షులు) సభ కధ్యక్షతవహించారు. కే.శే. కొమ్మారెడ్డి, సర్దార్ దండు నారాయణ రాజు, మాజీ తాలూకా రైతుసంఘాధ్యక్షులైన మేడికొండూరి వెంకటేశ్వరరావుగారు వగైరా నాయకుల చిత్రపటాలు, రైతు నినాదాలు సభాస్థలాన్ని అలంకరించాయి.

శ్రీ గాకపాటి సత్యనారాయణగారు రైతు ఉద్యమ చరిత్రను విపులంగా వివరించి, రైతు ఉద్యమంలో చీలికలులేకుండా ఐక్య తతో కృషిచేసేలా రైతులంతా తోడ్పడా లని ఉద్ఘాటించారు.

సర్దార్ నారాయణరాజుగారి, మరికొందరు దేశభక్తుల మరణాలకు సంతాపం వెల్లడిస్తూ తీర్మానాలు గావించబడ్డాయి. స్థానికనాయకు లైన మూల్పూరు రంగయ్య, అల్లూరి సత్య నారాయణగార్లను, దేశనాయకులను తక్షణం విడుదలచేయాలనీ; గాంధీ - జిన్నాలు తిరిగి కలుసుకోవాలనీ; యిరిగేషన్ వసతులు కల్పించాలని మొదలైన రైతు అవసరాలను గురించి 21 తీర్మానములు చేయబడ్డాయి.

250 మంది ప్రజలు ఎర్రజెండాలతో బారులుతీరి, జయజయధ్వానాలతో ఊరేగింపు సాగించారు ఆ సాయంత్రం. 100 రైతు కుటుంబాలకుచెందిన స్త్రీలుఊరేగింపులోపాల్గొ న్నారు.

మహాసభకు 1000 మంది పురుషులు, 400 మంది స్త్రీలు హాజరయారు.

గారపాటి సత్యనారాయణగారు జెండా నెగురవేస్తూ, దాని ప్రాముఖ్యతను గురించి చెప్పారు. ఆహ్వానసంఘాధ్యక్షులు కారమూడి సత్యనారాయణరెడ్డిగారు సభికులను, అధ్యక్షు లను ఆహ్వానిస్తూ మాట్లాడారు.

శ్రీ కాశీపట్నం కొండయ్యగారు పంపిన సందేశాన్ని, మహిళాసంఘం తరఫున వ్యవ సాయ కూలీసంఘంతరఫున యితరులుపంపిన సందేశాలను చదివారు.

సభా ప్రారంభకులైన శ్రీ ముక్కామల నాగభూషణంగారు తమ సహజధోరణిలో జాతీయ-అంతర్జాతీయ పరిస్థితులను గురించి, భారతదేశంలో అనాగరిక వ్యవసాయ పద్ధతి, సోవియట్ వ్యవసాయాభివృద్ధి, కరువుకాట కాలు అధికపంటలు మొదలైన విషయాలనుగు రించి ముచ్చటించారు. రైతు ఉద్యమంలోచీలి కలు లేవద్దని సోదర రైతుసంఘ నాయకుల్ని కోరారు. ప్రతినిధుల సమావేశ నిర్ణయాలన్నీ మహాసభలో యేకగ్రీవంగా ఆమోదించ బడ్డాయి.

ఈ నిర్ణయాలన్నీ నెరవేరాలంటే, స్త్రీ పురుషులంతా రైతుసంఘంలోసభ్యులుగాచేరి, గ్రామసంఘాలేర్పరచుకొని, సంఘాన్నిఅన్ని విధాలాబలపర్చాలని అధ్యక్షులు తమ అంత్యో పన్యాసంలో చెప్పారు.

రాత్రి "బాబూరావు" అనే బుర్రకథ చెప్ప బడింది, షుమారు 4000 మంది దూరగ్రామా లనుండికూడా హాజరైనారు.

నిల్వ వ్యాపారస్తుల దురాశ

ప్రజాసేవకులు పేదల్ని కాపాడుతున్నారు

కర్నూలుజిల్లాలో నందికొట్కూరు అనే తాలూకా ఉంది. జిల్లామొత్తం మీద యిది ఎక్కువ పంటలు పండే ప్రాంతం. అయినా, యీతాలూకా ప్రజలు ఆహారపదార్థలకు అలమటించవలసి వచ్చింది.

ఇది ఎలాజరిగిందో చూదాం:

మహబూబ్ నగర్ జిల్లా (నైజాం), యీ తాలూకాను అనుకొనివుంది. అక్కడ రక్షణ పరిస్థితుల తేల్పస్తంవల్ల నిలవ వ్యాపారస్థులకు మంచి అవకాశం దొరికింది. నందికొట్కూరు తాలూకాలో విపరీతధరలకు ధాన్యంకొని, రహస్యంగా కృష్ణానదిమీద తెప్పలపైదాటించ సాగారు. పుట్టిధాన్యం కంట్రోలు రేటు రు 263 ఉంటే, రు. 350 వరకు యిచ్చి కొని, మహబూబునగర్ జిల్లాలో రు. 700 వరకు అమ్మ నారంభించారు. క్రమంగా తాలూకాలో, ముఖ్యంగా పాతకోట పిర్కా గ్రామాలలో, ధాన్యం దొరకడమే దుర్లభమైంది. జొన్నలు సహితం రూపాయికి 1¾ పడికంటె (పడి అంటే సుమారు 1¾ సేరు) ఎక్కువ దొరకడం లేదు.

సహజంగా ధరలు పెరగడంచూచి, ధనిక రైతులు తమవద్ద నిల్వవున్న ధాన్యాన్ని విడుదల చేయడం మానివేశారు, ధరలు ఇంకా పెరుగుతాయనే ఆశతో.

కాంగ్రెసు-కమ్యూనిస్టు ఐక్యత

ఇట్టి పరిస్థితులే తాలూకాఅంతటా వ్యాపించేటట్లున్నాయి. అలాజరక్కుండా ఆపడానికి జిల్లా రైతుసంఘాధ్యక్షులైన సి. పుల్లారెడ్డిగారు (కమ్యూనిస్టు) కాంగ్రెసు ప్రముఖులైన శ్రీ స్వామిరెడ్డిగారు నిశ్చయించుకున్నారు. ప్రజల్ని కాపాడ్డంలో వీరికిగల రాజకీయభేదాభిప్రాయాలు అడ్డురాలేదు. సెప్టెంబరు మొదటి వారంలో యిద్దరూ కలిసి, సిద్దేశ్వరం-మూర్వకొండ మొదలు (యిక్కడే తెప్పలమీద ధాన్యం రహస్యంగా దాటవేసేవారు) పరిసర గ్రామాల్లో సంచారం చేశారు. నిలవ వ్యాపారస్థులు యెలా ప్రజల రక్తం పీలుస్తున్నారో, ఎలా యిటు పాతకోటపిర్కా ప్రజల్ని, అటు నైజాం ప్రజల్ని దోపిడీచేసి తమ యినుప పెట్టెలు నింపుకుంటున్నారో ఉపన్యాసాల ద్వారా వివరించిచెప్పారు. వారి ఆటల్ని అరికట్టకపోతే, కరువు జిల్లా అంతటా ఎలా వ్యాపించగలదో చూపించారు. ప్రజల్లో చైతన్యం కలిగింది. నిల్వ వ్యాపారస్తులు ప్రజాశత్రువులుగా బట్టబయలు చేయబడ్డారు. వారి రహస్యవ్యాపారాన్ని అరికట్టుటకు రెండు మూడుపోటాలు రైతుసంఘవాలంటీర్లు కావలాకాచారు. గ్రామస్థులు వారికి పూర్తిగా సహాయపడ్డారు. ఫలితం, ధాన్యం బయటికి పోకుండా నిలిచింది.

అపూర్వమైన మార్పు

ఈప్రజాసమీకరణవల్ల పరిస్థితుల్లో అపూర్వమైన మార్పువచ్చింది. సిద్దేశ్వరంలో ఒకవర్తకుడు రహస్యంగా 2 పుట్ల జొన్నలు నిలవచేసి ఉంచాడు. అతనొకరోజున బహిరంగసభకు హాజరయాడు. ఉపన్యాసాలు విన్నాడు. తన్ను ప్రజలెంత అసహ్యించుకుంటున్నారో చూచాడు. మరునాడు వచ్చి, తాను నిలవ ఉంచిన సరుకును కొన్నధరకు అమ్మివేశాడు. రహస్యవ్యాపారం సాగించే మరికొందరు వర్తకులు బహిరంగసభకు వచ్చి, ధామికి ఎన్నడూ అట్టిపనిచేయమని వాగ్దానం చేశారు.

సంగమేశ్వరం అనే మరొకగ్రామంలో కూడా యిలాగే ఒక నిలవవ్యాపారస్తుడు తనవద్ద ఉన్న పుట్టి ధాన్యాన్ని సీటలకు అమ్మివేశాడు.

ఈ విధంగా రహస్యవ్యాపారం పూర్తిగా ఆగిపోయింది. ఇప్పుడు కంట్రోలు రేట్లకు ధాన్యం పుష్కలంగా లభిస్తోంది.

అయితే తాలూకాలో స్థానికాధికారులు అమలు జరిపే ధాన్యసేకరణ విధానం అవకతవకగా ఉంది. ధనికరైతుల వద్దా నాల్గవవంతే, బీదరైతులవద్దా నాల్గవవంతే, ధాన్యం వసూలు చేస్తున్నారు. అందువల్ల ధనికరైతులవద్ద చాలా సరుకు నిలవ ఉంటోంది. అది దొంగ మార్కెట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని తప్పించి సక్రమమైన పద్ధతిలో అమలుజరిపించుటకు రైతుసంఘ నాయకులు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు.

బుక్కపట్నంలో దొంగవ్యాపారుల పతకం

అనంతపురంజిల్లా బుక్కపట్నంలో దొంగవ్యాపారం విరివిగా జరుగుతుండేది. సెప్టెంబరు 19 వ తేదీని మార్వాడీ వాకీరావు అనే వర్తకుడు రహస్యంగా బండిమీద మూడు బియ్యపుమూటలు తోలించుకుపోతూంటే, రైతుసంఘవాలంటీర్లు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. 26 వ తేదీని సుంకు సుబ్బారాయుడు అనే నిల్వవ్యాపారస్తుడు తనబండిలో 6 బియ్యపుబస్తాలువేసి, తోలించుకుపోతూంటే, వాలంటీర్లు బండిని ఆపుచేశారు. దాన్ని పోలీసుస్టేషనుకు మరలించడానికి ప్రయత్నిస్తూంటే, దాదాపు 20 మంది దుండగీండ్ర సహాయంతో సుంకు సుబ్బారాయుడు సరుకును దౌర్జన్యంగా లాక్కుపోవాలని ప్రయత్నించాడు. కాని, వాలంటీర్లు అక్కడి ప్రజల సహాయంతో బండిని, సరుకును అడ్డగించి పోలీసులకు స్వాధీనంచేశారు.

ఎటు చూచినా తమకు ఆటంకాలే కలుగుతూండడంవల్ల, వర్తకులంతా చందాలు వేసుకొని, రైతుసంఘాన్ని కూలద్రోయడానికి వర్తకసంఘం ఒకదాన్ని స్థాపించుకున్నారు.

29 వ తేదీని వీరొక పన్నాగం పన్నారు. రైతుసంఘ వర్కర్లను రెచ్చగొట్టి, వారిని క్రిమినల్ కేసుల్లో యిరికిద్దామని నిశ్చయించుకున్నారు. నాలుగు బళ్లలో బియ్యపుబస్తాలు వేసి, బాహాటంగా బ్యాండు వాయిద్యాలతో తోలుకు వస్తున్నారు. "అడ్డం వచ్చే ధీరులు ఉంటే రండి" అని సవాలు చేశారు. గ్రామ రైతుసంఘ ప్రెసిడెంటుకు కబురు పంపారు. కాని, అతడేమీ చేతగానివాడుకాదు. ఎప్పుడు చెయ్యివేసుకోవాలో, ఎప్పుడు శాంతం వహించాలో, అతనికితెలుసు. అనుమయంలో రెచ్చిపోయి, దౌర్జన్యం కలిగించుకుంటే రైతుసంఘానికేగాక, ప్రజల ఐక్యతకే ముప్పు వాటిల్లేట్టుంది. కాబట్టి బళ్లను ఆపుచేయలేదు. నిలవవ్యాపారస్తుల ముఖాలు కిందికి దించుకుపోయాయి! పాపం తమ పతకం పారలేదు మరి!

ఈ సంఘటనను గురించి వెంటనే జిల్లా రైతుసంఘ ప్రెసిడెంటు టి. నాగిరెడ్డిగారు, సంయుక్త కార్యదర్శి ఎం. కె. దానప్పగారు జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. తక్షణమే కలెక్టరు విచారణకై ఉత్తరువులు పంపించారు. ప్రజాసంస్థల సత్ప్రేరణకి తాను తప్పక సహాయంచేస్తానని వాగ్దాన మిచ్చారు.

చిలకలూరిపేటలో ప్రజా సహకారం

గుంటూరుజిల్లా, చిలకలూరిపేటలో 25-9-44 వ తేదీ రాత్రి మున్నలూరి రంగయ్య అండ్ కంపెనీవారి దొడ్డివాకిట్లో 2 లారుబళ్ళు ఉండటం చూచి, స్థానిక యువజనసంఘం వారు కావలా కాచారు. తెల్లవారుఝామున 4 గంటలకు యిద్దరు దాగస్తులు 18 జొన్నల బస్తాలను బళ్ళపై వేస్తూంటే, కనిపెట్టారు. వెంటనే ఊళ్లో వున్న పెద్దల్ని తీసుకొచ్చి, చూపించారు. బళ్ళు కరణంగారి యింటి ముందుగా వెళ్తున్నాయి. వాలంటీర్లు కరణంగారిని లేపి, బళ్లపై వున్న సరుకును అప్పగించారు. జిల్లా కలెక్టరుకు, అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరుకు పిటీషను కూడా పంపించారు. స్థానిక ఆహారకమిటీ సభ్యులంతా అక్కడ హాజరయారు. వారిలో ఓవర్సీయరు, సబ్ రిజిస్ట్రారు, పంచాయితీబోర్డు ప్రెసిడెంటు, స్థానిక కాంగ్రెసు నాయకుడైన శ్రీ చట్టి నరసింహాచారిగారు-అంతావున్నారు. దొంగతనం బయటపడింది!

కాని, నిలవ వ్యాపారస్థులు తప్పించుకోడానికి ప్రయత్నించారు. ఆసరుకంతా కూలీలకొరకు ఉద్దేశింపబడినట్లు స్టేటుమెంటు యిచ్చారు. అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు విచారణకు వచ్చారు. చాలామందిపెద్దలు తాము స్వయంగా చూచిన విషయం తెలియజేశారు. కూలీలుకూడా, షావుకారు కొట్లోనుంచి తాము రహస్యంగా సరుకు తోలుతున్నమాట నిజమేనని సాక్ష్యం చెప్పారు. అనాటి సరుకు తమకే ఉద్దేశించబడినట్లు తమచేత వేలుముద్దర్లు వేయించుకున్న సంగతిని బట్టబయలు చేశారు. షావుకార్లగుట్టు బయటపడింది.

2.10.44 వ తేదీని అర్వపల్లి రామయ్య కంపెనీవారు చీటీలేకుండా అరబస్తాబియ్యం బయటికి పంపుతూంటే, నలుగురు గ్రామస్థులు చూచి, స్టేట్మెంటుయిచ్చారు. తిరిగి 10 నిమిషాలకు మరొక అరబస్తా కొలుస్తూంటే, వాలంటీర్లు కనిపెట్టి, బయటికి రాగానే పట్టుకున్నారు. 23 రు గ్రామస్థుల సంతకాలతో వెంటనే కలెక్టరుకు పిటీషను వెళ్లింది.

ఈలోగా షావుకార్లు ఒక ఎత్తువేశారు. స్థానిక కాంగ్రెసువాదియైన తోట శీనయ్య నాయుడుగారి మీద కమ్యూనిస్టులకు అనుమానం కలుగజేయాలని నిశ్చయించుకున్నారు. ఆయనపేర పెర్మిటు లేపివేసి ఒక అరబస్తాకు పెర్మిటు తెచ్చారు! ఆయన ఎందుకురాలేదని ప్రశ్నిస్తే, వెంటనే ఆయన సొమ్ము యివ్వడమేమి, అందువల్ల రిపోర్టు ఇన్‌స్పెక్టరుగారికి పంపుతున్నామని. అవాలు! శీనయ్య నాయుడుగారు ఈ కుట్రను 500 మందిగల బహిరంగసభలో బట్ట బయలు చేశారు! కమ్యూనిస్టులు ఆహారసమస్యపై చేసేకృషిని ప్రశంసించారు.

ఇంతింత యెత్తులతో తమ దోపిడీనికొనసాగించాలని ప్రయత్నిస్తున్నారు దొంగ వ్యాపారస్థులు. కాని, ప్రజాసేవకులు ప్రజా ఉద్యమం ద్వారా వారి పన్నాగాలను భగ్నం చేస్తున్నారు.

యండ్రాయిలో ప్రజావిజయం

గుంటూరు తాలూకాలో యెండ్రాయి అనే గ్రామం ఉంది. అక్కడ మద్ది సుబ్బారావు అనే నిలవవ్యాపారస్థుడు దొంగమార్కెట్టులో బియ్యం రు. 38 చొప్పున అమ్ముతున్నాడు. కొందరు ధనిక రైతులు వీటికి తోడ్పడుతున్నారు. వీళ్ళ ఆటకట్టాలని నిశ్చయించుకున్నారు స్థానిక యువజనసంఘ సభ్యులు. 2.10.44 తేదీని 8 బస్తాల బియ్యం రహస్యంగా బండిమీద పోతూంటే, గ్రామస్థుల సహాయంతో బండిని ఆపుచేశారు. కంట్రోలు రేటుప్రకారం షావుకారుకు సొమ్మియిచ్చి, పెద్దవైకొన్నిబియ్యం తోలుకువెళ్ళేరైతులకు తిరిగి యిప్పించారు.

మేమూరు మునసబు ఆటకట్టింది

మేమూరుగ్రామంలో (కృష్ణా) కిరోసిన్ రేషనింగు ప్రవేశపెట్టి సుమారు 10 మాసాలైంది. ఈ 10 మాసాలలోను గ్రామమునసబు కార్డు పోయినవారివద్ద, కొత్తకార్డులు పొందవలసిన వారివద్ద 2 అణాల మొదలు 11 అణాలవరకు తన ఇష్టంవచ్చినట్లు వసూలుచేయడం పరిపాటయింది. పోనీ ఆసొమ్ముకైనా కార్డులు యిచ్చాడా అంటే, అలా యివ్వలేదు, ఎప్పటికప్పుడు ఒక్కొక్క చీటీ యిచ్చి, వర్తకుని వద్దకు పంపేవాడు. గ్రామస్థులు యీ అక్రమాన్ని మాన్పించ నిశ్చయించుకున్నారు. 2.10.44 వ తేదీని తాలూకా రైతుసంఘ యాజమాన్యాన తహసిల్దారువద్దకురాయబారం వెళ్ళి, మేమూరు మునసబుచేసే అక్రమాన్ని వివరించి చెప్పారు. తహసిల్దారు అంతా విన్నాడు. వెంటనే 40 రేషన్ కార్డులమీద సంతకాలుచేసి యిచ్చాడు. మునసబుచర్యను అసహ్యించుకొని, అతనిపై తగుచర్య తీసుకుంటానని వాగ్దానం చేశాడు.

మునసబు వెంటనే ఎవరికి యివ్వవలసిన సొమ్ము వారికి తిరిగి యిచ్చివేశాడు. రేషనింగులో యిప్పుడెట్టి అక్రమాలు జరగడం లేదు. ఆదినంలో మునసబు అంటే భయపడ్డ వ్యక్తులు రైతుసంఘంయొక్క శక్తిని గుర్తించి ధైర్యంగా ప్రజాకార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

జోహారులు

కామ్రేడ్ దండమూడి కేశవరావు 1940 లో పార్టీలో చేరాడు. పార్టీ కార్యక్రమములో దీక్షతో పాల్గొని పనిచేసేవాడు. ప్రజాసేవకో ముందడుగువేసేవాడు. అఖిలభారత రైతు మహాసభకు వాలంటీరుగా వచ్చి చివరివరకు పనిచేశాడు. కృష్ణాకాలువ మరమ్మతులలో పార్టీ పిలుపు వినగానే త్రవ్వకపనిలో పాల్గొని చివర వరకు పనిచేశాడు. ఎంతో ఆదర్శప్రాయంగా పనిచేయుచున్న కామ్రేడ్ కేశవరావు 25 వ ఏటన స్వగ్రామం గుండిగుంటలో 24.9.44 వ టైఫాయిడ్ జ్వరమువలన మరణించాడు.

డాక్టరు రాజగోపాలు నాల్గుసంవత్సరములుగా ఉరవకొండలో ప్రాక్టీసుచేస్తూ, బీద సాదలకు చాలా ఆప్తులయ్యారు. వైద్య సహాయమేకాక, కరువునివారణ కృషిలోనూ తాలూకా కరువునివారణ కమిటికి అధ్యక్షుడుగాను పనిచేశారు. రాయలసీమ కరువునివారణకై రాష్ట్ర రైతుసంఘం పంపిన వాలంటీర్ల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించారు.

తన వైద్యవిద్యతో ప్రజాపూర్వమాలకు సాహాయం చేయడం తన కర్తవ్యమనుకున్న డాక్టర్ రాజగోపాలు సెప్టెంబరు 26 వ తేదీ రాత్రి 12 గంటలకు టైఫాయిడ్ జ్వరంతో మరణించారు.

టైఫాయిడ్ జ్వరానికి బలి అయిన ఈ యిద్దరు కామ్రేడ్లకు మా విప్లవ జోహారులు. వారి ఆశయసిద్ధికై పట్టుదలతో పనిచేద్దామని శపథం తీసుకుందాం.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పోలిష్ కాందిశీక ప్రభుత్వం

(2 వ పేజీ తరువాయి)

ఇలా ప్రభుత్వంలోను, ప్రభుత్వానికి అండగావున్న ప్రజలలోను ఐక్యత హెచ్చుతున్నా, ఇటాలియన్ ప్రజాప్రభుత్వం అనేక కష్టాలను ఎదుర్కొనవలసివస్తోంది. ముఖ్యమైన పరిశ్రమలన్నీ ఉత్తర ఇటలీలో ఉన్నాయి. పరిశ్రమలకు ముఖ్యావసరమైన బొగ్గు, విద్యుచ్ఛక్తి ఉత్తర ఇటలీలోనే ఉన్నాయి. యుద్ధం మూలంగా పాడుపడిన రైలురోడ్లు రహదారులింకా బాగుపడలేదు. పరిశ్రమలింకా తిరిగి తలయెత్తలేదు. ఇంతేగాదు. బలమైన సైన్యాన్ని నిర్మించడానికి ఆయుధాలు, పరికరాలు, దుస్తులూ కావాలి ఇవన్నీ మిత్రరాజ్యాలు సప్లయిచేయాలి. ఆహార సమస్యను ఎంతో జాగ్రత్తగా పరిష్కరించుతున్నా, ఇంకా పట్టణాలకు సరిపడే ఆహార పదార్థాలు ఉత్పత్తి కావడంలేదు. లోకోద్ధరణ సంఘం ద్వారా ఆహారపదార్థాలను పంపించాలి. కాని ఈ విషయంలో బ్రిటిష్ అమెరికాలు పేచీపెట్టాయి. మొన్నమొన్నటి వరకు తగు సహాయం పంపలేదు. సోషలిష్టుల, కమ్యూనిస్టుల ప్రాబల్యానికి భయపడి, వారి ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వం అని రుజువుచేయడానికిగాను, సహాయంపంపలేదు.

సామ్రాజ్యవాదుల ఓటమి

ఇప్పటిప్రభుత్వం అసమర్థమైన ప్రభుత్వం అని వంకచెప్పి తొలగించాలని, తిరిగి రాజ వంశీకులతోను బదోగ్లియోతోను ఒక ప్రభుత్వం ఏర్పరచాలని మిత్రరాజ్యాలు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. కాని ఈ కుట్రలన్నీ ఇటాలియన్ ప్రజాబలం ముందు ఓడిపోయాయి.

ఇప్పుడు ఇటాలియన్ ప్రభుత్వాన్ని సంపూర్ణంగా బ్రిటిష్ అమెరికాలు గుర్తించాయి ఇటలీ ప్రభుత్వ ప్రతినిధులు లండన్, వాషింగ్టన్లలో ఇక ఉంటారు. లోకోద్ధరణ సంఘంలో ఇటలీనికూడ చేర్చుకోడంవల్ల, ఇటలీకి కావలసిన సహాయం లభించుతుంది. ఈ విధంగా ఇటలీలోకూడ ప్రజాస్వామ్య ఉద్యమం బలపడి వేళూనింది. ఉత్తర ఇటలీ విముక్తితో, ఇటాలియన్ ప్రజాబలం మరిన్నిరెట్లు హెచ్చుతుంది. యూరప్ భావిరాజకీయాల్లో ఇటలీకి ప్రముఖ స్థానం లభించుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

యుగోస్లావియా

గత యుద్ధానంతరం, యుగోస్లావియాను సృష్టించింది మిత్రరాజ్యాలు. అటు జర్మనీ, ఇటు సోవియటు ప్రాబల్యం హెచ్చకుండ ఉండడానికి, తమప్రాబల్యం క్రింద కొన్ని దేశాలను అట్టిపెట్టుకోడానికి, ఆనాటిమిత్రరాజ్యాలు ప్రయత్నించాయి. అలాంటి దేశాలలోనిదే యుగోస్లావియా. దీనిలో సెర్బులు, క్రోటులు, స్లోవేనీలు అనే జాతులున్నాయి. దీనిప్రభుత్వం సెర్బ్ జమీందార్ల ఆధిపత్యంక్రిందకువచ్చింది. యుగోస్లావియా పతనానికి కారణం, ఆదేశంలోని వివిధ జాతులమధ్య అనైక్యత, దాని పరిపాలకులు అవినీతిపరులూ అవడం.

అట్టి యుగోస్లావియాను, నాజీ దాస్యం నుండి తప్పించడానికి మార్షల్ టిటో నాయకత్వాన కమ్యూనిస్టులు గెరిల్లా ఉద్యమం లేవదీశారు, యుగోస్లావియా ప్రతిఘటనా ఉద్యమం బలపడి, అనేక ప్రదేశాలకు నాజీ చెర నుండి విముక్తి కల్గింది. ఫాసిస్టు వ్యతిరేక పార్టీలన్నీ కలిసి జాతీయస్వాతంత్ర్య ఉద్యమాన్ని నిర్మించాయి. మార్షల్ టిటో దానికి నాయకుడు.

కాని టిటోనునాయకునిగా గుర్తించడానికి 1½ సంవత్సరాలు పట్టింది. యుగోస్లావియా కాందిశీక ప్రభుత్వమూ, బ్రిటన్ అమెరికాలు టిటోను చాలకాలం గుర్తించలేదు. ఫాసిస్టు ఏజంటూ, ద్రోహీ అయిన మిహాలోవిచ్‌ను గుర్తించి, ప్రజలను గందరగోళ పరిచాయి. కాని చివరకు మిహాలోవిచ్‌ను త్రోసిరాజన వలసి వచ్చింది.

చర్చిల్‌కొడుకు గూడా ప్రశంసించాడు

ఇప్పుడు యుగోస్లావియా కాందిశీక ప్రభుత్వంగూడ టిటోను గుర్తించింది. విముక్త యుగోస్లావియాను పరిపాలనసాగించే అధికారం టిటోకే ఈయబడింది; నూతనయుగోస్లావ్ ప్రభుత్వంలో టిటో ప్రతినిధు లిద్దరున్నారు. ప్రధాని చర్చిల్‌కొడుకు రండాల్ఫ్ చర్చిలు, యుగోస్లావియాను సందర్శించి, టిటోను పొగిడాడు. టిటో అన్నిపక్షాలవారిని ఐక్యపరిచాడని పశంసించాడు. భావియూరప్ దృశ్యాన్ని యుగోస్లావియాలో చూడవచ్చునంటూ మెచ్చుకొన్నాడు.

యుగోస్లావియాలో జాతీయ స్వాతంత్ర్య ఉద్యమం ప్రజల్లో వేళూనుంది. వయస్సు వచ్చినవారందరూ వోటుచేసి ఎన్నుకొన్న 65 గురు సభ్యులతో ఒక సమితి ఏర్పడింది. ఇదే పైస్వాతంత్ర్య ఉద్యమాన్ని నడుపుతుంది. ఇంతేగాక ఆయాజాతులకు సంపూర్ణ జాతీయ హక్కులను ప్రసాదించుటద్వారా, జాతీయైక్యత ఏర్పడింది. ఇట్టి స్వాతంత్ర్య ఉద్యమాన్ని మొదట గుర్తించి సహాయపడింది సోవియట్. ఈనాడు సోవియట్ సైన్యాల తోడ్పాటుతో, టిటో దేశభక్త సైన్యాలు, తమ దేశాన్ని నాజీ చెరనుండి విడిపించుతున్నాయి. జమీందార్ల ప్రాబల్యాన్ని తొలగించుకొని, జాతీయైక్యతనేర్పరుచుకొన్న యుగోస్లావియా, భవిష్యత్ యూరప్ రాజకీయాలలో ప్రముఖ స్థానంవహించుతుంది.

జకోస్లావేకియా

జకోస్లావేకియా మధ్య యూరపులోకల్లా పెద్ద పారిశ్రామిక దేశం. హిట్లరును సంతృప్తి పరచాలనే బ్రిటిషు - ఫ్రెంచి అభివృద్ధి నిరోధకముఠాల వత్తిడికి జకోస్లావేకియా లొంగిపోయింది. సోవియట్ సహాయంతో హిట్లరును ఎదిరిస్తే, తాము సహాయం చేయకపోవడమేగాక, అంతర్యుద్ధంకూడ పురిగొల్పుతామని, నాటిబ్రిటన్ ఫ్రాన్సు పాలకవర్గాలన్నాయి. అందుచే జకోస్లావేకియా ప్రభుత్వం లొంగిపోయింది. మ్యూనిక్ ద్రోహంజరిగింది. ఇంతేగాక ఆదేశంలోనే, వున్న స్లొవాక్‌లు జర్మన్లు, మాగియార్‌లు - మొదలగు జాతుల సమస్య పరిష్కరింపబడలేదు.

కాని నేడు పరిస్థితులు మారిపోయాయి. ద్రోహులంతా బట్టబయలయ్యారు. జకోస్లోవేకియా దేశభక్తులంతా తమ దేశవిముక్తికి కృషిచేస్తున్నారు. రెడ్‌ఆర్మీ రాకకు ఎదురు చూస్తున్నారు. జకోస్లావేకియా అధ్యక్షుని ప్రకటనలే ముస్ముందు ఆదేశం ఎలావుండేది తెలియజేస్తుంది. అతడు, జకోస్లావేకియా భద్రత, జక్-సోవియటు మైత్రిపై ఆధారపడి వుంటుందన్నాడు. ఒకప్లానుతోగూడిన ఆర్థిక విధానం (అంటే పెట్టుబడిదారుల ప్రయోజనాలకే మొదటిస్థానం ఇచ్చేపద్ధతి కాకుండా) ఏర్పరుస్తామన్నాడు. జకోస్లావేకియాలోని అన్ని జాతులకు సమానహక్కులుంటాయని హామీ నిచ్చాడు.

ఇవన్నీ ఆచరణలోకి తేడానికి అవసరమైన ప్రజా ఐక్యతకూడ సమకూరింది. సోషలిస్టుపార్టీ (అధ్యక్షుడు బీనెస్ ఈపార్టీకి చెందినవాడే) సోషల్ డెమాక్రటిక్‌పార్టీ, కమ్యూనిస్టుపార్టీలు పైకార్యక్రమాన్ని ఆచరణలోకి తేడానికి ఐక్యతతో కంకణంగట్టాయి.

రెడ్‌ఆర్మీ సాయంతో నేడో రేపో జకోస్లావేకియా విముక్తి కానున్నది. జకోస్లావేకియాలో కొత్త ప్రభుత్వం యుద్ధానంతరమే ఏర్పడుతుంది. కాని ఈలోగా విముక్తిచెందిన దేశంలో, స్థానిక "జాతీయ స్వాతంత్ర్య కమిటీల" సహకారంతో పరిపాలన కొనసాగించబడుతుంది.

పోలండు

హిట్లరు దురాక్రమణకాలంలో అనేక దేశాల ప్రభుత్వాలు పరదేశాలకు తలదాచుకోడానికి పారిపోయాయి. అలాంటి కాందిశీక ప్రభుత్వాలన్నిటిలోను పోలిష్ ప్రభుత్వం, కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక ప్రభుత్వం.

అభివృద్ధి నిరోధకుల పంథా

"ఇది సోవియటుకు ప్రతికూలంగాను, ఫేసిస్టులకు అనుకూలంగాను మెలగుతోంది. నాజీ జర్మనీతో పోరాడితే, సోవియట్‌సహాయ పడతానంది. అభివృద్ధి నిరోధకులైన పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రాబల్యంలోఉన్న పోలిష్ ప్రభుత్వం ఆ సహాయాన్ని కాలదన్నింది ఆ విధంగా యుద్ధానికి దారితీసింది. ఆ పోలిష్ పరిపాలకులే పోలెండ్ రైతులను నిరక్షరాస్యులుగాను అజ్ఞానులుగాను ఉంచి దోపిడిచేసేవారు. కార్మికవర్గ సంస్థలను నాశనంచేశారు. అలాంటి ప్రభుత్వ ప్రతినిధులే నేడు లండన్‌లో కూర్చుని నానా హంగామా చేస్తున్నారు. కాని ఇంగ్లండులోను, అటు పోలండులోను కూడ వీరి ప్రాబల్యం దినదినం నశించిపోతోంది. పోలండు ముఖ్యసేనానుల నల్గురిలోనూ ఒకడైన జెలిగోవిస్కీ లండన్‌లోని పోలిష్ కాందిశీక ప్రభుత్వాన్ని విడనాడాడు ఈనాడు లండన్‌పోలిష్‌సూరాలో కూడ చీలికలు వస్తున్నాయి. కరుడుగట్టిన సోవియట్ - వ్యతిరేకులొకప్రక్క, అంతో కొంత వరకు మితవాదులొకప్రక్క చేరుతున్నారు. ఈనాటి పోలిష్ ప్రధాని రెండవ తెగకు చెందినవాడు. పోలిష్ అధ్యక్షుడు, జనరల్ సోస్నోవిస్కీ మొదటి తెగకు చెందినవాడు. ఈ తెగ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడ జూచినా [illegible] దానికి వార్సా తిరుగుబాటు [illegible] నిదర్శనం.

వార్సా తిరుగుబాటు

రెండు నెలల క్రితం, జనరల్ [illegible] కోవిస్కీ (లండనులోనున్న పోలిష్ ప్రభుత్వ సర్వసైన్యాధిపతి) వార్సాప్రజలను తిరుగుబాటు చేయండని ఆజ్ఞాపించాడు. కాని ఈ తిరుగుబాటును, సోవియట్ మిలటరీపూర్వ [illegible] సమన్వయపరచిగాని, కనీసం ఇతర [illegible] రాజ్యాలతో చెప్పిగాని చేయలేదు. అరోపన ఇది: ఈ తిరుగుబాటు [illegible] తమ "ప్రతిష్ఠ" హెచ్చుతుంది. లేదా, [illegible] రాజ్యాలు - ముఖ్యంగా సోవియట్ - [illegible] చేయలేదుగాబట్టి ఓడిపోయిందని నింద [illegible] వచ్చు. అలాగే నింద వేస్తూ దుష్ప్ర[illegible] చేశారుకూడా. కాని ప్రపంచం అం[illegible] వాన్ని గుర్తించింది. చివరకు సోస్నోవిస్కీ [illegible] సైనికాధిపత్యం నుండి ఊడబెరుక [illegible] వచ్చింది పోలిష్ కాందిశీక ప్రభుత్వం.

అయినా ఈ అభివృద్ధి నిరోధకుల [illegible] పూర్తిగా కట్టలేదు. సోస్నోవిస్కీస్థానే "జనరల్ బోర్" సర్వసైన్యాధిపతి అయ్యాడు. ఎవరీతడు? సోస్నోవిస్కీ ఆజ్ఞానుసారం తిరుగుబాటు లేవదీసి లక్షలకొలది ప్రాణాలను అనవసరంగా బలిపెట్టిన మహాయోధుడు. 63 రోజుల తిరుగుబాటు జరిగినా, ఒక్క రోజైనా ఇతడు వార్సాలోలేడని, వ్యతిరేక పోలిష్ కమిటీ అధ్యక్షుడు చెబుతున్నాడు. పైగా తిరుగుబాటుచేసిన పోలిష్ సైన్యాలను జర్మనీకి లొంగిపొమ్మని ఇతడు సలహా ఇచ్చాడు ఇతడుకూడ చివరకు జర్మనీకి లొంగిపోయాడు. ఇదివరదాకా, వార్సాకు అవతలవున్న సోవియటుసైన్యాలతో సంబంధం ఏర్పడిందంటూ అబద్ధ ప్రకటనలు చేసిన ఇతడు, జర్మనీపై తిరుగుబాటుచేసిన సైన్యాలను విస్తులానదిని దాటించి రెడ్‌ఆర్మీతో కలవడానికి ఎట్టి ప్రయత్నమూ చేయలేదు. పైగా అలా స్వతంత్రించి (మిగతా 8వ పేజీ)

20 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ, బందరు

అక్టోబరు 27, 28, 29 తేదీలలో

అధ్యక్షులు: శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణరావుగారు ఎం. ఎల్. ఏ.

ప్రారంభకులు: శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఎం. ఎల్. ఏ.

పతాకోత్సవం: శుభ్రతసేన్‌గుప్తగారు ('స్టూడెంట్' పత్రిక సంపాదకులు)

శ్రీ స్థానం నరసింహారావుగారి, ఇంకా మరికొందరి ఉపన్యాసములుండును. ప్రతినిధులందరు 26 వ తారీఖు సాయంత్రానికే బందరు రావాలి. 29 వ తారీఖు బహిరంగసభకు విద్యార్థులు, పౌరులు రా ప్రార్థన.

రావి సుబ్బారావు,
ఆహ్వానసంఘ కార్యదర్శి.

(7 వ పేజీ తరువాయి) పోరాడిన పోలిష్ సైనికులను నిరాయుధులనుచేసి జర్మనీ కప్పగించ మొదలెట్టారు ఇతని క్రిందిఉద్యోగులు. అయినా కొంతమంది పోలిష్‌వీరులు, అటు జర్మన్లతోను, ఇటు పోలిష్ ద్రోహులతోను పోరాడుతూ ఎర్రసైన్యంతో కలిశారు. వార్సా తిరుగుబాటును లేవదీసి లక్షలకొలది ప్రజల ప్రాణాలను బలిపెట్టిన ఈ ద్రోహులంతా అంతిమపరీక్షలో నశించబోతున్నారు.

స్వతంత్ర పోలిష్ కమిటీ

కాని, నిజమైన పోలిష్ ప్రజాప్రతినిధులు స్వతంత్ర పోలిష్‌కమిటీలో ఉన్నారు. ఈకమిటీని సోవియట్ ప్రభుత్వం గుర్తించింది. ఇది అప్పుడే లుబ్లిన్‌లో ప్రభుత్వం ఏర్పరచుకొని పరిపాలన సాగించుతోంది. రైతులకుభూమిని పంచిఇచ్చి, ప్రజాస్వామిక పరిపాలన సాగించుతోంది. ఇదివరకు సోవియట్‌పైచేసిన దుష్ప్రచారంవల్ల మోసపోయిన వారుకూడా క్రమంగా దీనిని గుర్తించుతున్నారు. జాతీయపక్షం, సోషలిస్టుపార్టీ, రైతుపార్టీ, కార్మికపార్టీ - ఇవన్నీ నేడు స్వతంత్ర పోలిష్ కమిటీనే బలపరుస్తున్నాయి.

స్వతంత్ర పోలిష్‌కమిటీ ప్రకటించిన కార్యక్రమం ఇది:

సోవియటుతోను, జకోస్లావేకియాతోను స్నేహంగా ఉండుట. వయస్సువచ్చిన వారందరికీ వోటింగు హక్కు ఇచ్చుట. పెద్దపెద్ద జమీందార్లభూములను ప్రభుత్వపరంచేయుట. ముఖ్యపరిశ్రమలను ప్రభుత్వపరం చేయుట. విముక్తిచెందిన పోలెండులో ఇవన్నీ అపుడే ఆచరణలోకి వస్తున్నాయికూడా.

రెడ్‌ఆర్మీ, పోలెండ్‌ను విముక్తి చేసిన కొలదీ, స్వతంత్ర పోలిష్‌కమిటీ బలపడుతుంది. ఇప్పటికప్పుడే దాని ఆధ్వర్యాన లక్షన్నరసైన్యం సోవియటుతోకలిసి తమమాతృదేశానికి చెర తప్పించుతోంది. సోవియట్ వ్యతిరేక జమీందార్ల పరిపాలన నశించి, ప్రజాస్వామ్య ప్రభుత్వం మున్ముందు పోలెండులో ఏర్పడుతుందనడానికి ఎట్టిసందేహమూ లేదు.

ఈనాడు పోలిష్ సమస్యపై మాస్కోలో చర్చలు సాగుతున్నాయి. చర్చిల్, స్టాలిన్, స్వతంత్ర పోలిష్‌కమిటీ ప్రతినిధులు, పోలిష్ కాందిశీక ప్రభుత్వ ప్రధాని. ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

ఈచర్చల ఫలితం ఎలా వుంటుందో సులభంగా చెప్పవచ్చు. పోలిష్ కాందిశీక ప్రభుత్వంలో సోవియటు ప్రతికూల ముఠా అంతా తొలగిపోవాలి; 1935 నాటి నిరంకుశరాజ్యాంగ చట్టం పోయి 1921 నాటి రాజ్యాంగాన్ని తిరిగి పోలెండు ప్రవేశపెట్టాలి. అప్పుడే రాజీసాధ్యమవుతుంది. అదేవిధంగా తత్ఫలితంగా కోరే "స్వతంత్ర బలిష్టపోలెండు" నిర్మాణంసంభవమవుతుంది.

బాల్కన్ రాజ్యాలలో

ఇక బాల్కన్‌రాజ్యాల విషయం చూద్దాం. బాల్కన్ దేశాలంటే, రుమేనియా, బల్గేరియా గ్రీసు, యుగోస్లావియాలు. యుగోస్లావియా విషయం ఇదివరకే ప్రస్తావించాం. తక్కిన వాటి విషయం పరిశీలించుదాం. ఈ రాజ్యాలన్నీ మొదట బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతుల్లోను, ఆపిమ్మట జర్మను సామ్రాజ్యవాదుల చేతుల్లోను కీలుబొమ్మలుగా ఉంటూ వచ్చాయి. ఏవి నియమాలులేని భూస్వాములు-పెట్టుబడిదారుల ముఠాలు ఈదేశాలను పరిపాలించుతూ వచ్చాయి. ఒక దేశంతో మరొకదేశం తలపడుతూ, నిరంతరం కొట్టుకు చచ్చేవాళ్లు. అట్టి బాల్కనుదేశాలలో ఇప్పుడే ప్రజాస్వామ్యప్రభుత్వాలుతలయెత్తుతున్నాయి.

రుమేనియాలో "జాతీయ ఐక్య" ప్రభుత్వం ఏర్పడింది. లిబరల్సు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు, ఈ ప్రభుత్వంలో వున్నారు. బల్గేరియన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులకు ప్రముఖస్థానం ఏర్పడింది. ఉప ప్రధాని, అంతరంగికమంత్రి, ఇద్దరూ కమ్యూనిస్టులే. దేశద్రోహులైన జమీందార్లను, పెట్టుబడిదార్లను అరెస్టుచేసి, వారి ఆస్తిని లాగివేసి, వారిని శిక్షించుతోంది ఈ ప్రభుత్వం.

గ్రీసు కాందిశీక ప్రభుత్వంలో ఇపుడు ఇద్దరు కమ్యూనిస్టు మంత్రులున్నారు. వీరు కార్మిక, వ్యవసాయశాఖలకు మంత్రులు. గ్రీసు శత్రు దాస్యంనుండి విమోచనంపొందిన తర్వాత, ప్రజల అభీష్టాన్ననుసరించి పరిపాలించడానికి ఈ ప్రభుత్వం అంగీకరించింది. ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాతనే, గ్రీసు రాజు గ్రీసులో ప్రవేశించాలి అని ఇదివరలో గ్రీసు దేశభక్తదళాలు కోరినసంగతి మనకు తెలిసిన విషయమే. కాబట్టి గ్రీసు భావిప్రభుత్వం ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు.

ఇదీ నూతనంగా ఆవిర్భవించుతూన్న యూరప్ కథ.

సామ్రాజ్యవాదుల పెత్తనమిక సాగదు

సామ్రాజ్యవాదులు, యుద్ధంలో జయించాక శాంతిమహాసభలో, ప్రజల ఇష్టానిష్టాలతో సంబంధంలేకుండానే, తమ పెత్తనానికి అవసరమైన నిర్ణయాలను గావించరా?, అని ప్రశ్నించవచ్చు.

కాని అట్టి ఆటలు కొనసాగవు. శత్రుదాస్యంనుండి విముక్తి అయిన ప్రతియూరప్ దేశంలోను అభేద్యమయిన ఐక్యత ఏర్పడింది. ఫాసిస్టు దురాక్రమణ కాలంలో అగ్నిపరీక్షలకు నిలచి గెలిచిన ఐక్యత ఇది. అందుచే ఈ ఐక్య ప్రజా వుద్యమాలముందు సామ్రాజ్యవాదుల ఆటలు సాగవు.

ఈ యుద్ధానికి పూర్వంకూడా స్పెయిన్, ఫ్రాన్సు, జకోస్లావేకియాలలో ప్రజా ఐక్య సంఘటన (పాప్యులర్ ఫ్రంట్లు) లుండేవి. అయినా నేటివలె అప్పుడవి బలిష్టంగాలేవు. హిట్లరు అనుకూలురైన సామ్రాజ్యవాదుల చేత, సోవియట్ ప్రతికూలురచేత, ఆనాటి ప్రజాఐక్యసంఘటనలు ఓడించబడ్డాయి. దృఢమైనఐక్యత లేకపోవడంవల్ల, సోవియట్‌పై చేసిన దుష్ప్రచారం కొందరిలో పనిచేయడంవల్ల, ఆనాడు ప్రజా ఐక్య సంఘటనలు బలహీనపడి ఓడిపోయాయి.

కాని ఈనాడు ఫాసిస్టు దాస్యంలో అగ్నిపరీక్షకుగురియైన వివిధప్రజాస్వామ్య శక్తులు బలిష్టమైన, అభేద్యమైన, ఐక్యత నిర్మించుకొన్నాయి. ఇదివరకువలె ఎవరూ "బోల్షివిక్ భూతాన్ని" సృష్టించి ఎవరినీ భయపెట్టలేరు. రెడ్‌ఆర్మీనిజాంచి, సోవియట్‌యూనియన్‌నిజాంచి, ఆక్రమితయూరప్‌లోని దేశభక్తులంతా ఉత్సాహపడ్డారు. తమ దేశాని కెన్నటికైనా ముక్తివుందనే ఆశను కల్పించిందెవరంటే, రెడ్ ఆర్మీయే అని చెప్పాలి. ఇంతేగాక ప్రతిదేశంలోను కమ్యూనిస్టులు ఫాసిస్టుప్రతిఘటనఉద్యమంలోముందు నిలచి గౌరవస్థానాలను అలంకరించారు.

యూరప్‌లోని ఈ స్వాతంత్ర్య ఉద్యమాల ఆశయం ఏమిటి? తమతమ దేశాలలో స్వాతంత్ర్యమూ, ప్రజాస్వామ్య పరిపాలనా, స్థాపించడం. ఇందుకోసమే అవి పోరాడుతున్నాయి. ఈపోరాటంలో దేశద్రోహులుగా పనిచేస్తూవచ్చిన అభివృద్ధినిరోధకులు, జమీందార్లు - పెట్టుబడిదార్ల తొత్తులైన, కుట్రదార్లు నశించిపోతున్నారు. అందుచే మొదటిఆశయం సఫలమౌతోంది. రెండవఆశయం, స్వతంత్ర రాజ్యాంగాధికారంతో దేశాలన్నీ ఒకే కుటుంబంగా ఏర్పడటం. దురాక్రమణకు గురికాకుండా శాంతియుతమైన జీవితాన్ని నిర్మించుకోడం. ఇప్పుడు యూరప్‌లో తలయెత్తిన ఐక్య స్వాతంత్ర్య ఉద్యమం. అనేక జాతుల మధ్య, పార్టీలమధ్య ఐక్యతను నిర్మించగల్గింది. జాతులసమస్యను పరిష్కరించగలిగింది. అందుచే మున్ముందు స్వాతంత్ర్యప్రియులైన వివిధదేశాల ప్రజలను ఒకే కుటుంబంగా కలుపలేకపోతుందని భయపడనవసరంలేదు.

ఇంతేగాక, యూరప్‌లో తిరిగి అభివృద్ధినిరోధకతత్వం తలయెత్తకుండా కాపాడటానికి సోవియటు యూనియన్‌వుంది. అలా తలయెత్తకుండా చేయుడానికి టెహరాన్‌లో మిత్రరాజ్యాలు నిశ్చయించాయి. టెహరాన్ నిర్ణయాలను మిత్రరాజ్యాలచేఅమలుపరపించగల శక్తి, బ్రిటిషు - అమెరికన్ ప్రజాఉద్యమాలలోను, యూరప్‌దేశాల ప్రజాఉద్యమాలలోను వుంది. ఈశక్తి నానాటికి వృద్ధిపొందుతోంది. టెహరాన్ తర్వాత ప్రజా చైతన్య ఫలితంగా మిత్రరాజ్యాలమధ్య మరింత ఐక్యత ఏర్పడుతోంది. ప్రజాశక్తులేవిజయంపొందుతున్నాయి.

యుగోస్లావియాలో టిటోను, నూతన ఇటాలియన్ ప్రభుత్వాన్ని, డిగాల్ ప్రభుత్వాన్ని, గుర్తించడం, బల్గేరియా - రుమేనియాలలో అభివృద్ధి నిరోధకముఠాల్ని అణచడంలో సోవియటుచేసిన సూచనలను బ్రిటన్-అమెరికాలు అంగీకరించడం-ఇవన్నీ ప్రజా విజయాలను, సామ్రాజ్యవాదుల-వారి ఏజంట్ల అపజయాలను తెలియజేస్తున్నాయి.

యూరప్‌లో పాతయుగం నశించి, నూతనయుగం ప్రారంభమయింది. 300 ఏండ్లుగా నిరంతర యుద్ధాలకు పుట్టినిల్లయిన యూరప్ రూపురేఖలు మారిపోతున్నాయి. ప్రజాబలం, ప్రజాఐక్యత, ప్రజాచైతన్యం నూతన ప్రజాస్వామ్య యూరప్‌ను కాపాడి, పోషించి, పెంపొందించు కోగలవు.

★ యుద్ధసమీక్ష

రెడ్ ఆర్మీ అఖండ విజయాలు

రెడ్‌ఆర్మీ అఖండవిజయాలతో పురోగమించుతోంది. లాట్వియా రాజధాని నగరం 'రీగా'కు దాస్యవిమోచనం కల్గింది. తూర్పుప్రష్యాపై దుముకడానికి సోవియటుసైనికులు తమ నాయకుల ఆజ్ఞకోసం నిరీక్షిస్తున్నారు. ఈలోగా మెమెల్, టిల్సిట్ మొదలగు ముఖ్యకీలకస్థానాలపైన, తూర్పుప్రష్యాపైన బాంబులు వాయినాలువర్షిస్తున్నాయిసోవియట్‌విమానాలు.

ఫిన్లండు ఉత్తరాన పెట్సామో రెడ్‌ఆర్మీకి చేజిక్కింది. ఇటీవల సోవియటు - ఫిన్లండు ఒడంబడికలో, పెట్సామో, సోవియట్‌యూనియన్‌కు ఈయబడింది. పెట్సామో, సోవియటుకు వచ్చే సావికా సప్లయిలను నాశనం చేయడానికి శత్రువులచేతిలో బలమైన నౌకా కేంద్రంగా ఉపయోగపడుతూ వచ్చింది.

హంగరీలోకూడ శరవేగంతో రెడ్‌ఆర్మీ పురోగమించుతోంది. రెడ్ ఆర్మీ ధాటికి ప్రభుత్వ పునాదులు కూలాయి. హంగరీ రాజాతరపునపరిపాలించే "హోర్తీ", హంగరీ లొంగిపోయినట్లు ప్రకటించాడు. కాని హంగరీరాజధాని నగరం 'బుడాపెస్టు'లో రేడియోను ఫేసిస్టులు ఆక్రమించారు ఫేసిస్టు పార్టీ స్వయంగా అధికారం స్వీకరించినట్లు అభివార్త. "హోర్తీ" ఫేసిస్టులగులామే, అయినా, చివరిక్షణంలో మిత్రరాజ్యాలకు లొంగడానికి నిశ్చయించుకున్నాడు, కానిఫేసిస్టులుఅలాచేయనీయలేదు. ఈసంఘటన, హంగరీలోనిదేశభక్తుల తిరుగబడడానికిప్రోత్సాహమిస్తుంది. ఏమైనా, హంగరీ విముక్తికి ఇంకెన్నాళ్లో పట్టదు.

యుగోస్లావియాలో సైతం, విజయాన్ని మనవారిచే వరించుతోంది. సోవియటు రాజులు, 'టిటో' దేశభక్తసైన్యాలు ముఖ్యకీలకస్థానమైన 'నిష్'ను పట్టుకొన్నాయి. అటు రాజధానీ నగరమైన బెల్గ్రేడ్ పొలిమేరలలోను, వీధులలోను సంకులసమరం జరుగుతున్నట్లు అభివార్త.

గ్రీసురాజధాని నగరం "ఏథెన్సు"ను గ్రీసు దేశభక్తులు స్వయంగా నాజీ రాక్షసుల చెరనుండి తప్పించారు. గ్రీసు, అల్బేనియాలలో మరికొన్ని అదనపుబలాలు మిత్రసైన్యాలకు సహాయంగాదిగాయి. క్రమంగా శత్రువులను తరిమివేస్తున్నాయి.

పశ్చిమరంగంలో ఆకెనుచుట్టూ వలయం పూర్తిఅయింది. అమెరికా సేనలు విజయాన్ని సాధించాయి. ఆకెన్‌లో వీధివీధిని, ఇంటింటా హోరాహోరీ యుద్ధం జరుగుతోంది.

ఈవిధంగా అన్ని రంగాలలోను విజయం మనవాళ్లదే. అయితేయేమి, హెచ్చవకొంది, గోరింగ్, గోబెల్సుల గొంతుల పెద్ద అరపులు అరుస్తున్నాయి. కాని గొంతు చించుకొంటున్నా వారికి కలిగే ఫలితం శూన్యం. ప్రాక్పశ్చిమాలనుండి మిత్రసైన్యాలు భీషణయుద్ధాలకు సమాయత్తమౌతున్నాయి. ఈ క్షణమో మరుక్షణమో ఒక్కుమ్మడిగా జర్మనీ నడిగడ్డపైన, మిత్రసైన్యాలు దెబ్బ తీయనున్నాయి. అది నాజీ జర్మనీ పతనానికి నాంది కాగలదు.

— తుమ్మల వెంకటరామయ్య

17—10—44

సవరణలు

క్రిందటి సంచికలో "తిరువూరు తాలూకాలో మొఖాసాదార్ల దండయాత్ర" అన్నశీర్షక క్రింద ఒకవ్యాసం ప్రచురించాం. దానిలో రెండవ పేరాలో "దీనికి ఫలితంగా 20 చెర్వులకు మరమ్మతులు పూర్తి అయినాయి. మరమ్మతులు కావలసిన చెర్వులు యింకా 25 వుంటాయి." అనివుంది. దానికి సవరణ: "దీనికి ఫలితంగా మరమ్మతులకుగాను 20 చెర్వులకు ఎస్టిమేట్లు పూర్తి అయినాయి. ఎస్టిమేట్లు కావలసిన చెర్వులు యింకా 25 వుంటాయి."

4 వ పేరాలో "కాయంటువట్టాలు బాధ నివారణకు, రికార్డు సెటిల్మెంటుకు రైతులు దావావేశారు. అనేవాక్యానికి ముందు "తుమ్మగూడెంలో" అని చేర్చుకోవాలి.

★

ఈ సంచిక 4 వ పేజీలో రాహుల్‌సంకృత్యాయన్ "విజ్ఞానశాస్త్రానికి"అధ్యాపకుడిగా నియమించ బడినట్లు ఉంది "ప్రాచ్యవిజ్ఞానశాస్త్రానికి" అని ఉండాలి.

ప్రజాశక్తి
★
భారత కమ్యూనిస్టు పార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక
★
సంపాదకుడు:
మద్దుకూరి చంద్రశేఖరరావు

Printed and Published by
Katragadda Rajagopala Rao
at Prajasakti Press,
Governorpet - Bezwada.

END OF ISSUE